Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారం

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 206 విశాఖపట్నం, 29 మే 2024 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## అలాంటి ఎన్జీవోల నుంచి దేశాన్ని కాపాడాలి : ప్రధాని మోదీ



జమ్మూకశ్మీర్‌లో ఈసారి రికార్డు స్థాయిలో ఓటింగ్ నమోదవడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. కశ్మీర్‌లో పరిస్థితులపై అనుమానాలు వ్యక్తం చేసిన వారికి, ప్రపంచానికి కశ్మీరీలు గొప్ప సందేశం ఇచ్చారని వ్యాఖ్యానించారు. ఈ లోక్ సభ ఎన్నికల సందర్భంగా కశ్మీర్‌లో గత 40 ఏళ్లల్లో ఎన్నడూ చూడని విధంగా గరిష్ఠ స్థాయిలో పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే.

ఈ పరిణామంపై మోదీ జాతీయ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. "దేశంలో ఏ పనిచేయాలన్నా ప్రభుత్వం ఓ వ్యూహంతో, ప్రణాళికతో రంగంలోకి దిగుతుంది. దేశ న్యాయవ్యవస్థకు నేను చెప్పదలుచుకున్నది ఇదే. సమస్యల పరిష్కారానికి ఓ ప్రణాళిక ఆధారంగా పనిచేయాలి. కొన్ని సార్లు అక్కడ ఇంటర్నెట్ సేవలు నిలిపివేయాల్సి వచ్చింది. దీనిపై కొన్ని ఎన్‌జీవోలు కోర్టుకు వెళ్లాయి. అప్పట్లో ఇదో పెద్ద ఇష్యూగా మారింది. కానీ స్థానికులు తమ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలు గత ఐదేళ్లుగా నిరంతరంగా అందుబాటులో ఉన్నాయని గర్వంగా చెప్పుకుంటున్నారు. ఇలాంటి ఎన్‌జీవోల నుంచి దేశాన్ని కాపాడాలి. గొప్ప లక్ష్యం దిశగా ప్రయాణంలో తొలుత కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి" అని మోదీ అన్నారు.

ఆర్టికల్ 370 అనేది ఓ నాలుగైదు కుటుంబాల అజెండా అని ప్రధాని వ్యాఖ్యానించారు. అది దేశ ప్రజలు, కశ్మీరీల ఎజెండా ఎంతమాత్రం కాదని పేర్కొన్నారు. దేశంతో అనుసంధానమయ్యామన్న భావన కశ్మీరీలలో ఉందని, పోలింగ్ సందర్భంగా ఇది ప్రతిఫలించిందని పేర్కొన్నారు. సాధారణ ప్రజలు ఎవరో గెలవాలని ఓటు వేయరని మోదీ అన్నారు. సామాన్యుల ఓటు హక్కు వారికి రాజ్యాంగ స్ఫూర్తిపై ఉన్న నమ్మకానికి ప్రతీక అని అభివర్ణించారు.

## స్ట్రాంగ్ రూమ్‌లను తనిఖీ చేసిన కలెక్టర్, సీపీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున, పోలీస్ కమిషనర్ డా. ఎ. రవిశంకర్ తనిఖీ చేశారు. మంగళవారం ఉదయం స్ట్రాంగ్ రూమ్ల వద్దకు వెళ్లిన వారు అక్కడ మూడంచెల భద్రతాపరమైన చర్యలను పరిశీలించారు. అన్ని చోట్లా భద్రతాపరమైన పరిస్థితులు సరిగ్గా ఉన్నాయా లేదా అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి తగిన జాగ్రత్తలు సూచించారు. స్ట్రాంగ్ రూమ్ల వద్ద అమర్చిన సీసీ టీవీల పనితీరు, మానిటరింగ్ రూమ్ నుంచి జరుగుతున్న పర్యవేక్షణ తీరును పరిశీలించారు. అక్కడ పరిస్థితులను గమనించిన వారు అక్కడ అధికారులకు, సిబ్బందికి పలు సూచలను చేశారు. మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం వారిద్దరూ లాగ్ బుక్లలో సంతకాలు చేశారు. వారి వెంట ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు ఉన్నారు.

## సీఎం జగన్‌పై రాయి దాడి కేసు నిందితుడికి బెయిల్ మంజూరు

ఏపీ సీఎం జగన్ పై ఏప్రిల్ 13న విజయవాడలో రాయి దాడి జరగడం తెలిసిందే. ఈ కేసులో నిందితుడు సతీశ్ కు విజయవాడ 8వ అదనపు జిల్లా కోర్టు నేడు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో నిన్న వాదనలు పూర్తి కాగా, తీర్పును నేటికి రిజర్వ్ చేశారు.

ఈ నేపథ్యంలో, న్యాయమూర్తి నేడు తీర్పు వెలువరించారు. నిందితుడు సతీశ్ కు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. శని, ఆదివారాలు పోలీస్ స్టేషన్ లో సంతకం చేయాలని సతీశ్ ను ఈ సందర్భంగా కోర్టు ఆదేశించింది.

సతీశ్ ప్రస్తుతం జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. బెయిల్ ఉత్తర్వులు జైలు అధికారులకు అందిన తర్వాత సతీశ్ విడుదల కానున్నాడు.

## పిన్నెల్లికి హైకోర్టులో భారీ ఊరట-మరో మూడు కేసుల్లోనూ బెయిల్..!



ఏపీలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా మాచర్లలోని పాల్వాయి గేట్ పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనలో హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపై అనంతరం మరో మూడు కేసులు నమోదయ్యాయి. వీటిలో హత్యాయత్నంతో పాటు దాడుల కేసులు ఉన్నాయి. దీంతో వీటిలో అరెస్టు ముప్పు ఉందన్న కారణంతో ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు.

దీనిపై ఇవాళ విచారణ జరిపిన హైకోర్టు ఆయనపై దాఖలైన మూడు కేసుల్లోనూ ముందస్తు బెయిల్ ఇస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. పోలింగ్ రోజు మాచర్లలో చోటు

(మిగతా 2లో)

## జూన్ 4 తర్వాత ఆయన మాజీ సీఎం : అమిత్ షా



**భద్రక్:** ఒడిశా అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో భాజపా అధిక స్థానాలు గెలుచుకుంటుందని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ఆశాభావం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో 17 లోక్‌సభ, 75 అసెంబ్లీ నియోజకవర్గాల్లో విజయం సాధిస్తామన్నారు. భద్రక్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని చాంద్‌బలిలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో అమిత్ షా పాల్గొని మట్లాడారు. జూన్ 4 తర్వాత నవీన్ పట్నాయక్ మాజీ సీఎం అవుతారన్నారు. 25 ఏళ్ల తర్వాత ఒడిశాకు ఒడియా భాష, సంస్కృతీ సంప్రదాయాలు తెలిసిన వ్యక్తి సీఎంగా రాబోతున్నారంటూ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో భాజపా ప్రభుత్వం ఏర్పాటైతే యువత ఉపాధి కోసం ఎక్కడికీ వెళ్లాల్సిన

(మిగతా 2లో)

## పాన్, ఆధార్ అనుసంధానం.. ట్యాక్స్‌పేయర్లకు మే 31 చివరితేది




పాన్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తీ ఆదాయపు పన్ను చట్టం-1961 ప్రకారం ఆధార్‌తో అనుసంధానం చేయాలి. ఇప్పటికే దీనికి సంబంధించిన గడువు ముగిసింది. చేయని వారి పాన్ ఇప్పటికే నిరుపయోగంగా మారి ఉంటుంది. అలాంటి వారు రూ.1,000 అపరాధ రుసుముతో అనుసంధానం పూర్తి చేసుకోవచ్చు. దీన్ని 2024 మే 31లోపు పూర్తి చేయాలని తాజాగా ఆదాయ పన్ను విభాగం పన్ను చెల్లింపుదారులను అప్రమత్తం చేసింది.

లేనిపక్షంలో 2024 మార్చి 31కి ముందు చేసిన లావాదేవీలపై అధిక రేటు వద్ద పన్ను కోత/పన్ను చెల్లింపులు ఉంటాయని స్పష్టం చేసింది. టీడీఎస్/టీసీఎస్ చెల్లింపులు ఎగవేసినట్లుగా కొంతమంది పన్ను చెల్లింపుదారులు నోటీసులు అందుకున్నారని గుర్తుచేసింది. దీనికి పాన్ నిరుపయోగంగా మారడమే కారణమని తెలిపింది. అధిక రేటు వద్ద పన్ను కోత/చెల్లింపు చేయకపోవటం వల్ల నోటీసులు అందాయని స్పష్టం చేసింది. అలాంటి వారందరికీ మే 31 వరకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. ఆలోపు పాన్ యాక్టివేట్ అయినవారిపై ఎలాంటి అదనపు భారం ఉండదని వెల్లడించింది.

**అనుసంధానం అయ్యిందో లేదో ఎలా తెలుసుకోవాలి?**

ఆధార్‌తో పాన్ అనుసంధానం చేసుకోవాలని సీబీడీటీ ఎప్పటి నుంచో చెబుతోంది. దీంతో చాలా మంది ఇప్పటికే ఈ ప్రక్రియను పూర్తి

(మిగతా 2లో)

## జీవో రాకముందే వేల కోట్ల భూములకు బలవంతపు ఒప్పందాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వేల కోట్ల రూపాయల విలువచేసే దళితులకు కేటాయించిన అసైన్డ్ భూముల బలవంతపు రిజిస్ట్రేషన్ల విషయంలో ఏపీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కే ఎస్ జవహర్ రెడ్డిపై ఆరోపణలు చేసి 72 గంటలయ్యిందని, ఇప్పటికీ ఆయన నుంచి సరైన సమాధానం లేదని జనసేన నేత పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు. మంగళవారం ద్వారకానగర్ పౌర గ్రంధాలయం విశాఖలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, బిసి ఎస్ సీ ఎస్ టీ లను భయపెట్టి జవహర్ రెడ్డి అండ్ కో అసైన్డ్ భూములు దోచుకున్నారని, చక చకా రిజిస్ట్రేషన్లు చేసేసుకొన్నారని చెప్పారు.

**రాష్ట్ర చరిత్రలో వేలకోట్ల రూపాయల అతి భారీ భూ కుంభకోణం**

రాష్ట్ర చరిత్రలో వేలకోట్ల రూపాయల అతి భారీ భూ కుంభకోణం ఇదని అన్నారు. రాజ్యంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ స్ఫూర్తికి , ఆశయాలకు విరుద్ధంగా ఐ ఏ ఎస్ లనేత్రుత్వంలో జరిగిన కుంభకోణమిదని అన్నారు. దళితులకు ప్రభుత్వ భూములు ఇవ్వాల్సిన జవహార్ రెడ్డి లాంటి ఐ ఏ ఎస్‌లు అంతకముందు ప్రభుత్వాలు కేటాయించిన భూములను తన బినామీల పేరిట రాయించుకోవడం దారుణమని, దళితుల పొట్ట కొట్టడమే అని ధ్వజమెత్తారు. జవహార్ రెడ్డి ముఠా ముందే భూములు రాయించుకున్నారని ఆ పనులన్నీ పూర్తి అయ్యాక ప్రధాన కార్యదర్శిగా వున్న జవహార్ రెడ్డి తన పలుకుబడితో ఆ తర్వాత జీఓ 596 రిలీజ్ చేశారని చెప్పారు.

**జి వో 596 వచ్చిన పది రోజులనుంచే రిజిస్ట్రేషన్లు**

గత ఏడాది డిసెంబర్ 19 వ తదీన జీ ఓ వస్తే కేవలం వచ్చిన పది రోజులు నుండే రిజిస్ట్రేషన్ లు జరిగిపోయాయని అన్నారు . గండిగుండంలో సర్వే నంబర్ 271/6 కాలకొండ భరత్ సుభాష్ రిజిస్ట్రేషన్ చేయుంచుకున్నారని, ముకుందపురం నుంచి మెహెర్ చైతన్య వర్మ రుద్రరాజు, సుభాష్ పేరుపై అనేక రిజిస్ట్రేషన్‌లు జరిగాయని డాక్యుమెంట్లను విలేకరుల సమావేశంలో ప్రదర్శించారు. ఆనందపురం మండలంలోని భూమి భోగాపురం లో కూడా రిజిస్ట్రేషన్ లు జరిగాయని, రాజ్ కుమార్ అగర్వాల్ పెరుపైనా అనేక రిజిస్ట్రేషన్ లు జరిగాయని చెప్పారు.సుభాష్ అనే వ్యక్తి ఎవరు? మెహెర్ చైతన్య వర్మ రుద్రరాజు, రాజ్ కుమార్ అగర్వాల్ లు ఎవరు అని ప్రశ్నించారు.

**సూర్రెడ్డి త్రిలోక్ సూత్రదారి?**

వేల కోట్ల రూపాయల విలువ చేసే అసైన్డ్ భూముల స్కాంకు ఈ రాష్ట్రంలోనే సంబంధంలేని సూర్రెడ్డి త్రిలోక్ సూత్రధా రి అని మూర్తి యాదవ్ ఆరోపించారు. ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి బినామీగా త్రిలోక్ భోగాపురం సన్ రే రిసార్ట్స్ సమీపంలోని ఫాం హౌస్ లో మకాం వేసి నిరుపేద

(మిగతా 2లో)

## కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధం కావాలని విశాఖ తూర్పు రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ అన్నారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విశాఖ తూర్పు పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ నిర్వహణకు అవసరమైన సదుపాయాలు, వివిధ బృందాలు ఏర్పాటు , చేయవలసిన విధులకు సంబంధించి అధికారులకు అవగాహన కల్పించి , సిబ్బందికి పలు ఆదేశాలు జారీ చేశారు. జూన్ 4న ఉదయం 8 గంటలకు ఆంధ్రా యూనివర్సిటీ న్యూ క్లాస్ రూమ్ కాంప్లెక్స్ మొదటి అంతస్తు నందు తూర్పు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని , ముందస్తుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఉంటుందన్నారు. 8 వ నెంబరు గదిలో అసెంబ్లీ, 9 వ నెంబరు గదిలో పోస్టల్ బ్యాలెట్, 10 వ నెంబరు గదిలో పార్లమెంట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

అసెంబ్లీ కౌంటింగ్ హాల్ నందు 14 కౌంటింగ్ టేబుల్స్ , పార్లమెంట్ హాల్ నందు 16 టేబుల్స్ లెక్కింపు కొరకు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్ ,మైక్రో అబ్జర్వర్ ఒక బృందంగా విధులు నిర్వహిస్తారన్నారు. స్ట్రాంగ్ రూమ్ నుంచి కౌంటింగ్ హాల్కు ముందస్తుగా కంట్రోల్ యూనిట్లను హమాలీలు తీసుకుని వస్తారని వారికి డ్రెస్ కోడ్ ఉంటుందన్నారు. స్ట్రాంగ్ రూములు పోటీ అభ్యర్థులు, ఏజెంట్లు సమక్షంలో తెరవాలని స్పష్టం చేశారు.

ప్రతి టేబుల్ వద్ద వారికి కేటాయించిన కంట్రోల్ యూనిట్లు మాత్రమే చెక్ చేసి కౌంటింగ్ చేయాలన్నారు. కంట్రోల్ యూనిట్ లెకింపు ప్రారంభానికి ముందు కంట్రోల్ యూనిట్లో నమోదైన మొత్తం ఓట్లు ఫారం 17సితో నమోదైన ఓట్లు సరి చూసుకోవాలని తేడా వస్తే వెంటనే సదరు కంట్రోల్ యూనిట్ ను రిటర్నింగ్ అధికారికి అప్పగించాలని జాయింట్ కలెక్టర్ పేరొన్నారు. కంట్రోల్ యూనిట్లో క్లాక్ ఎర్రర్ వస్తే కొత్త బ్యాటరీ వేసి ఆన్ చేయాలని, అప్పటికీ క్లాక్ ఎర్రర్ వస్తే రిటర్నింగ్ అధికారికి అప్పగించాలని కంట్రోల్ యూనిట్లో ఎటువంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలన్నా రు. కంట్రోల్ యూనిట్లో నమోదైన మొత్తం ఓట్లు ఫారం 17సీలో నమోదైన ఓట్లను ట్యాలీ చేసుకొని రిజల్ట్ బటన్ ప్రెస్ చేయాలని, కౌంటింగ్ ఏజెంట్లకు ఫలితాలు చూపించి వాటిని నిర్దేశించిన నమూనాలో నమోదు చేయాలని,

(మిగతా 2లో)

## సుప్రీంకోర్టులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు షాక్

### మధ్యంతర బెయిల్ విచారణకు నిరాకరణ !



ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కి సుప్రీంకోర్టు నుంచి ఎదురుదెబ్బ తగిలింది. కేజ్రీవాల్ హెల్త్ చెకప్ కోసం ఏడు రోజుల పాటు మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను తిరస్కరించింది. మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను వెంటనే విచారించేందుకు జస్టిస్ ఏఎస్ ఓక్ నేతృత్వంలోని ధర్మాసనం నిరాకరించింది. అంతే కాదు, దరఖాస్తు ఆలస్యంగా దాఖలు చేయడంపై కూడా ధర్మాసనం ప్రశ్నలు సంధించింది.

ఢిల్లీ లిక్కర్ కేసులో మధ్యంతర బెయిల్‌ను పొడిగించాలని కోరుతూ ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సార్వత్రిక ఎన్నికలు, ప్రచారం నేపథ్యంలో కేజ్రీవాల్‌కు జూన్ 1 వరకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన సుప్రీంకోర్టు.. జూన్ 2న తిరిగి జైలుకు వెళ్లాలని సూచించింది. దాంతో.. మరో నాలుగు రోజుల్లో కేజ్రీవాల్ బెయిల్ గడువు ముగియనుంది. అయితే.. ప్రస్తుతం వైద్య పరీక్షలు చేయించు కుంటున్న ఆయన.. మరికొన్ని టెస్టులు చేయాల్సిన అవసరం ఉందని డాక్టర్ల బృందం చెప్పినట్లు పిటిషన్‌లో ప్రస్తావిం చారు. ఈ క్రమంలోనే.. మరో 7 రోజుల పాటు మధ్యంతర బెయిల్ పొడిగించాలని సుప్రీంకోర్టును కోరారు కేజ్రీవాల్. అయితే కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏఎస్ ఓక్ నేతృత్వంలోని ధర్మాసనం తిరస్కరించింది.

# మళ్లీ విజయం సాధించేది మనమే



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** వైసీపీ అధినేత జగన్ సారధ్యంలో రాష్ట్రంలో రెండవ సారి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయం అని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు అన్నారు. మంగళవారం తమ నివాసం వద్ద కార్యకర్తలు తో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి కేడర్ అంతా కూడా నిచ్చింతగా ఉండొచ్చు అని, మీ అందరి కష్టం, ప్రజలందరి ఆశీర్వాదంతో పార్వతీపురం నియోజకవర్గంలో మళ్లీ రెండవ సారి వైసీపీ విజయం సాధించ బోతోంది అని కెడర్తో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో విజయావకాసాలపై ధీమా వ్యక్తం చేసిన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ అలజంగి జోగారావు ఇప్పటికే రాష్ట్రంలో సాధారణ ఎన్నికలు పూర్తి కావడం, మరో వారం రోజుల్లో జరగబోయే ఓట్ల లెక్కింపులో అధికారికంగా మన విజయం ప్రకటించడమే తరువాయి అని, ప్రజలంతా కూడా రాష్ట్రంలో జగనన్నను, మన నియోజకవర్గంలో తనను ఆశీర్వదించడం జరిగినది అని, ప్రజల ఆశీస్సులు, మీ అందరి కష్టం ఫలితంగా మళ్లీ మనం రెండవసారి విజయం సాదించబోతున్నాం అని మంగళవారం సాయంత్రం స్థానిక వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జోగారావు గారి క్యాంప్ కార్యాలయంలో కేడర్ తో కలిసి నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో జోగారావు విజయంపై 100% ఆశాభావం వ్యక్తం చేస్తూ కేడర్ లో జోష్ నింపడం జరిగినది.

అలానే ఈ సమీక్షలో మూడు మండలాలు, పురపాలక సంఘం పరిధిలో గల పోలింగ్ బూత్ ల వారీగా పడిన ఓటింగ్ సరళిపై ఒక అంచనాకు వస్తూ, హెచ్చు తగ్గులుపై చర్చించి అంతిమంగా ఇన్ని వేల ఓట్ల మెజారిటీతో తప్పక విజయం సాధించడం జరుగుతుంది అని, కావున మళ్లీ మన జగనన్న సారధ్యంలో ప్రజానీకానికి ప్రజా సంక్షేమ పాలనను కొనసాగించడం జరుగుతుంది అనే ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిదులు ఎంపీపీలు, జెడ్పీటీసీ లు, పార్టీ అధ్యక్షులు, వైస్ ఎంపీపీలు, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్ సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# జూన్ 1న హనుమజ్జయంతి ఉత్సవం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక పెద్ద బజారు వద్ద గల సీతారామ లక్ష్మణ సహిత దాసాంజనేయ స్వామి దేవాలయంలో జూన్ 1న హనుమజ్జ యంతి ఉత్సవం నిర్వహించనున్నట్లు స్వామి వారి అనూచన అర్చకులు వంశీ మోహన కృష్ణమాచార్యులు తెలిపారు. స్థానికంగా మంగళవారం విడుదల చేసిన పత్రిక ప్రకటన లో ఆయన పేర్కొంటూ శనివారం (జూన్1)నిర్వ హించ నున్న హనుమాన్ తిరు నక్షత్ర జయంతి ని పురస్కరించికొని శనివారం ఉదయం 5గంటలకు అష్టోత్తరశత (108) నారికేళములు , పంచామృత, ఫలరస, సుగంధ జలాలతో స్వామి వారికి అభిషేకములు, భూర్జ పత్రములతో పూజలు సింధూరార్చనలు తదితర పూజా కార్యక్రమం లను నిర్వహించ నున్నామని, మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలోనారాయణ సేవ( అన్నసమారాధన), సాయంత్రం ఆల యం లో శ్రీరామ నామ సంకీర్తన, హనుమాన్ చాలీసా, అనంతరంగొడవర్తి నర్సింహాచార్యులు (శ్రీరామచంద్ర దేవస్థానం రామతీర్థం) వారిచే హనుమత్ వైభవం పై పురాణ ప్రవచనం, చివరిగా మంగళ శాసనం, భక్తులకు తీర్థ ప్రసాదముల అంద జేయడం తో కార్యక్రమాలు ముగుస్తాయని ఆయన తెలిపారు.

# అమ్మవారి భక్తులకు మజ్జిగ పంపిణీ చేసిన పట్టా ఫౌండేషన్!



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** చినవాల్తేరు గ్రామదేవత శ్రీ కనకదుర్గ అమ్మవారి వార్షిక జాతర మహెూత్సవము సందర్భంగా మంగళవారం భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి దివ్య ఆశీస్సులతో మానవ సేవే మాధవ సేవ అనే స్ఫూర్తితో ఆవిర్భవించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ పట్టాఫౌండేషన్ సభ్యులు భక్తులకు చల్లని మజ్జిగ, మరియు పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. చిన వాల్తేరు గ్రామ ప్రజల సహాయ సహకారాలతో ధ్రునేత్ర కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గత వారం రోజుల నుండి జరుగుతున్న అమ్మవారి ఉత్సవాల్లో శ్రీ పట్టా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పట్టా రమేష్ బాబు, ఫౌండేషన్ సభ్యులు బొడ్డేడ వెంకట లక్ష్మి, జి.దేముడుబాబు, ఆర్. భాస్కర్, దొడ్డి రమేష్, ఎస్.నాయుడు, పీతల తాతారావు నాయుడు తది తరులు పాల్గొని జాతర మహెూత్స వానికి వచ్చిన భక్తులకు మజ్జిగ, మరియు పులిహోర విరివిగా పంపిణీ చేశారు.

# పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** 33/11 కె.వి యలమంచిలి సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి పి ఎస్ ఆర్ పేట రూరల్ ఫీడర్ లో పి ఎమ్ ఐ పనుల వలన నేడు యలమంచిలి మున్సిపాలిటీ, మండలంలో పులపర్తి, బయ్యవరం, పి ఎస్ ఆర్ పేట గ్రామాలకు యలమంచిలి, ఎర్రవరం, కొత్తపాలెం వ్యవసాయ కనెక్షన్లకు ఉదయం 5 నుంచి 8 గంటలు, మధ్యాహ్నం 2 గంటల నుంచి 6 గం.ల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు విద్యుత్ అధికారి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ మంగళవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.


విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345, 8247526179


## పంచాంగం

బుధవారం 29-05-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, వసంతరుతువు
వైశాఖమాసం

| | |
|---|---|
| తిథి | : బ. షష్ఠి ప. 01.10 |
| నక్షత్రం | : శ్రవణం ఉ. 08.43 |
| వర్జ్యం | : ప. 12.28 ల 01.58 |

# చిన్నారులను విక్రయిస్తున్న ముఠా అరెస్టు

**హైదరాబాద్:** చిన్నారులను విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మేడిపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ముఠా నుంచి 16 మంది చిన్నారులను కాపాడారు. వీరిలో కొందరు ఇతర రాష్ట్రాలకు చెందిన పిల్లలు ఉన్నట్టు గుర్తించారు. ఇటీవల మేడిపల్లిలో చిన్నారి విక్రయంతో ముఠా వ్యవహారం వెలుగులోకి వచ్చింది. నాలుగు రోజుల క్రితం పీర్జాదిగూడలో రూ.4.50లక్షలకు ఆర్ఎంపీ డాక్టర్ శోభారాణి శిశువును విక్రయించారు. ఆమెకు సహకరించిన మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేయడంతో ముఠాగుట్టు రట్టయింది. మొత్తం 16 మంది చిన్నారులను ఈ ముఠా విక్రయించినట్టు నిర్ధరించారు.


కేసు వివరాలను రాచకొండ సీపీ తరుణ్ జోషి మంగళవారం మీడియాకు వెల్లడించారు. "ఈ రాకెట్‌తో సంబంధం ఉన్న ఏజెంట్లు, సబ్ ఏజెంట్లు మొత్తం ఎనిమిది మందిని అరెస్టు చేశాం. ఇటీవల మేడిపల్లిలో శోభారాణి, సలీం, స్వప్నలను అరెస్టు చేశాం. వారిని అరెస్టు చేసిన సమయంలో ఇద్దరు చిన్నారులను రక్షించాం. సంతానం లేని వారికి పిల్లలను విక్రయిస్తున్నట్టు గుర్తించాం. దిల్లీ, పుణె నుంచి చిన్నారులను తీసుకొచ్చి అమ్ముతున్నట్టు దర్యాప్తులో తేలింది. దిల్లీ, పుణెలో ఉన్నవారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందం వెళ్లింది. తల్లిదండ్రుల నుంచి రూ.50వేలకు కొనుగోలు చేసి.. రూ.1.80 లక్షల నుంచి రూ.5.50 లక్షల వరకు చిన్నారులను విక్రయిస్తున్నారు" అని రాచకొండ సీపీ తెలిపారు.

# తునిలో యాసిడ్ ట్యాంకర్‌ను ఢీకొట్టిన గ్యాస్ సిలిండర్ల లారీ

తుని: కాకినాడ జిల్లాలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. తుని మండలం తేటగుంట వద్ద జాతీయ రహదారిపై హైడ్రోక్లోరిక్ యాసిడ్‌తో వెళ్తున్న ట్యాంకర్‌ను గ్యాస్ సిలిండర్లతో వెళ్తోన్న లారీ వెనుక నుంచి ఢీకొట్టింది. దీంతో యాసిడ్ ట్యాంకర్‌కు ఉన్న పైప్ ఒక్కసారిగా తెగిపోయి.. యాసిడ్ లీకైంది. ఆ ప్రాంతమంతా పెద్ద ఎత్తున పొగ వ్యాపించింది. ఆ పొగను పీల్చిన ట్యాంకర్ డ్రైవర్, ఆ మార్గంలో ప్రయాణిస్తున్న వారంతా అస్వస్థతకు గురయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో అదే మార్గంలో బస్సులో ప్రయాణిస్తున్న ఓ పరిశ్రమకు చెందిన ఉద్యోగులు సైతం తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వీరిని వెంటనే 108 వాహనంలో స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లారు.

యాసిడ్ వాసన చుట్టుపక్కల వ్యాపించడంతో ఏం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. వెంటనే సమాచారం అందుకున్న అన్నవరం ఎస్సై కిశోర్ కుమార్.. సిబ్బందితో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో క్యాబిన్‌లో ఇరుక్కుపోయిన లారీ డ్రైవర్‌ను జేసీబీ సాయంతో బయటకు తీసి తుని ఆస్పత్రికి తరలించారు. అనంతనం వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. అస్వస్థకు గురైన వారి వివరాలు తెలియాల్సి ఉంది.

# మలేరియా వ్యాధి ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలి



**పార్వతీపురం/ జియ్యమ్మవలస మండలం, (విశాఖ సమాచారమ్):** మలేరియా ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని జోనల్ మలేరియా అధికారి(జడ్ఎంఓ) డాక్టర్ ఎమ్. శాంతిప్రభ అన్నారు. ఈ మేరకు జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ టి. జగన్ మోనరావు,అధికార బృందంతో కలిసి మండలంలో ఉన్న బల్లేరు,తుమ్మిగూడ గ్రామాలు మరియు జియ్యమ్మ వలస పిహెచ్సి మంగళవారం సందర్శించారు.మండలంలో మలేరియా ప్రభావిత గ్రామాలలో జరుగుతున్న మొదటి విడత దోమల మందు పిచికారి కార్యక్రమాన్ని బల్లేరు గ్రామంలో తనిఖీ చేశారు.ఇంటింటికీ స్ప్రేయింగ్ చేపడుతున్న తీరును పరిశీలించి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తుమ్మిగూడ గ్రామంలో ఇటీవల వచ్చిన ఒక మలేరియా కేసును సందర్శించి ఆరోగ్య స్థితిని స్వయంగా పరిశీలించారు.గ్రామాలలో జ్వరాలపై ఆరా తీసి నిర్ధారణ పరీక్షలు మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఫీవర్ సర్వలెన్సు, ఫ్రైడే డ్రై డే కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టి మలేరియా డెంగ్యూ తదితర సీజనల్ జ్వరాలు ప్రబలకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం జియ్యమ్మవలస పిహెచ్సి లో ల్యాబ్ రికార్డులను తనిఖీ చేసి తగు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ శంకర రావు,ఏఎంఓ సూర్యనారాయణ,సబ్ యూనిట్ అధికారి నారాయణ రావు,ఈఓ సూర్యనారాయణ,హెల్త్ సూపర్వైజర్ శ్రీహరిరావు మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### పిన్నెల్లికి హైకోర్టులో భారీ ఊరట-మరో మూడు కేసుల్లోనూ బెయిల్..!

చేసుకున్న హింసాత్మక ఘటనల్లో పిన్నెల్లి పాత్రపై పోలీసులు పక్కా ఆధారాలు సేకరించి మూడు కేసులు నమోదు చేశారు. దీంతో ఆయన్ను అరెస్టు చేసేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇప్పటికే ఈవీఎం ధ్వంసం కేసులో బెయిల్ పొందిన పిన్నెల్లిని ఈ మూడు కేసుల్లో అరెస్టు చేస్తే కౌంటింగ్ సమయంలో ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉండటంతో హైకోర్టును బెయిల్ కోరారు.

దీనిపై నిన్న వాదనలు పూర్తి చేసిన హైకోర్టు.. ఇవాళ్టికి తీర్పు రిజర్వు చేసింది. కొద్ది సేపటి క్రితం పిన్నెల్లిపై దాఖలైన మూడు కేసుల్లోనూ ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు వెలువరించింది. దీంతో కౌంటింగ్ వేళ ఆయనకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోయింది. ఇప్పటికే అరెస్టు భయంతో మాచర్ల బయట ఉంటున్న ఆయన తిరిగి స్వస్థలానికి తిరిగి వచ్చేందుకు వీలు దొరికినట్లయింది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో ఆయన రేపోమాపో తిరిగి మాచర్లకు రానున్నారు.

### జూన్ 4 తర్వాత ఆయన మాజీ సీఎం : అమిత్ షా

అవసరం లేకుండా ఇక్కడే పరిశ్రమలు స్థాపిస్తామని హామీ ఇచ్చారు.

ఒడిశాలో మొత్తం 147 అసెంబ్లీ, 21 లోక్‌సభ సీట్లకు ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈసారి ఒడిశా పీఠాన్ని దక్కించుకోవడంతో పాటు లోక్‌సభ ఎన్నికల్లోనూ సత్తా చాటేందుకు కమలనాథులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో అమిత్ షా మాట్లాడుతూ.. "జూన్ 4 వచ్చాక.. నవీన్‌బాబు సీఎంగా ఉండరు. మాజీ సీఎం అవుతారు. భాజపా 17 లోక్‌సభ సీట్లు, 75 అసెంబ్లీ సీట్లు గెలుచుకుంటుంది" అన్నారు. ప్రస్తుతం తమిళ్‌బాబు (వీకే పాండియన్) తెర వెనుక ఉండి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని.. ప్రజలు కమలం గుర్తుపై ఓటు వేయడం తమను పాలించే అధికారాన్ని ఓ అధికారికి బదులు.. ప్రజా సేవకుడిని ఎన్నుకోవాలన్నారు. ఒడిశా ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ ఉచితంగా 5 కిలోల బియ్యం ఇస్తున్నారంటూ ప్రశంసించిన అమిత్ షా.. నవీన్ పట్నాయక్ తన ఫొటో ఉన్న గోనె సంచుల్లో బియ్యాన్ని పంచుతున్నారని విమర్శించారు.

### పాన్, ఆధార్ అనుసంధానం.. ట్యాక్స్‌పేయర్లకు మే 31 చివరితేది

చేశారు. కొందరికి తాము అనుసంధానం చేసిందీ లేనిదీ గుర్తు లేదు. ఒకవేళ ఆ సందేహం ఉంటే ఆదాయపు పన్ను శాఖ వెబ్‌సైట్‌లోకి వెళ్లి తనిఖీ చేసుకోవచ్చు. ఇన్‌కమ్ ట్యాక్స్ వెబ్‌సైట్‌లో 'లింక్ ఆధార్ స్టేటస్'పై క్లిక్ చేసి తెలుసుకోవచ్చు. ఇది వరకే అనుసంధానం చేసి ఉంటే లింక్ అయినట్లు సందేశం కనిపిస్తుంది. లేకుంటే ఫైన్ చెల్లించి ఆధార్-పాన్ అనుసంధానం పూర్తి చేయాలి.

**ఫైన్ చెల్లించి అనుసంధానం ఇలా..**

ఆదాయపు పన్ను శాఖ వెబ్‌సైట్‌లోకి ఎంటర్ కావాలి. అందులో 'ఈ-పే ట్యాక్స్'పై క్లిక్ చేయాలి.

అక్కడ పాన్ నంబర్‌ను రెండుసార్లు ధ్రువీకరించుకోవాలి. దిగువన ఫోన్ నంబర్ ఎంటర్ చేయాలి.

తర్వాతి పేజీలో మీ ఫోన్‌కు వచ్చే ఓటీపీని ఎంటర్ చేయాలి.

వెరిఫికేషన్ పూర్తయ్యాక మీకు వేర్వేరు పేమెంట్ ఆప్షన్స్ కనిపిస్తాయి. అందులో ఒకటి ఎంచుకోవాలి.

తర్వాతి ప్రక్రియలో అసెస్‌మెంట్ ఇయర్ (Ay 2023-24)ను ఎంచుకోవాలి. తర్వాత అదర్ రిసిప్ట్స్ (Other receipts (500) ఎంచుకోవాలి.

ఈ ప్రక్రియ పూర్తయ్యాక పేమెంట్ గేట్‌వేకు వెళుతుంది. అక్కడ చెల్లింపు పూర్తి చేయాలి.

పేమెంట్ పూర్తయ్యాక సంబంధిత వివరాలను డౌన్‌లోడ్ చేసుకుని పెట్టుకోవాలి. ఈ ప్రక్రియ పూర్తి చేశాక 4-5 రోజుల సమయం పడుతుంది. ఆ తర్వాత ఐటీ శాఖ ఈ-ఫైలింగ్ వెబ్‌సైట్‌లోని లింక్ ఆధార్‌ను క్లిక్ చేసి పాన్‌ను అనుసంధానం చేసుకోవచ్చు.

### జీవో రాకముందే వేల కోట్ల భూములకు బలవంతపు ఒప్పందాలు

దళితులను బెదిరించి భూములు లాక్కొన్నారని , బలవంతపు అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లు చేయించారని ఆరోపించారు.జవహార్ రెడ్డి దమ్మూ, ధైర్యం వుంటే ముఖ్య మంత్రి వై ఎస్ జగన్ పదే పదే ప్రవచించే ' నా ఎస్ సీ ' లకు తీరని అన్యాయం చేసిన త్రిలోక్ వ్యవహారాలపై దర్యాప్తుకు ఆదేశించాలని డిమాండు చేశారు.

ఈసీలు,సర్టిఫైడ్ కాపీలు రాకుండా బ్లాక్ చేసి...

ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత రిజిస్ట్రేషన్ల వివరాలు బహిర్గంతం కాకుండా , ఈ సి లు,సర్టిఫైడ్ కాపీలు రాకుండా రెవిన్యూ వెబ్ సైట్ ని జవహార్ రెడ్డి బ్లాక్ చేయించారని మూర్తి యాదవ్ ఆరోపించారు. జగన్ పారదర్శక ప్రభుత్వంలో ఈ సీ వెబ్ సైట్ ఎందుకు పనిచేయడం లేదని ప్రశ్నించారు. ప్రజలకు ఈ సి అనేక రకాలుగా ఉపయోగాలున్నాయని, కేవలం తమ బండారం బయటపడుతుందని సైట్ మూసేశారని ఆరోపించారు.

**సమీక్ష భూములపై జరపండి.. నన్ను జైలుకు పంపడం పై కాదు**

కుంభకోణం బయటపెట్టిన మూర్తి యాదవ్ ని ఎలా జైలుకు పంపాలో జవహార్ రెడ సమీక్ష జరిపారని ఆరోపించారు. నిజానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష జరపాల్సింది దళితలకు జరిగిన అన్యాయం గురించి, జీ వోను అడ్డం పెట్టుకొని దళితుల పొట్టగొట్టిన తీరు గురించి అని అన్నారు. మరో వారం రోజుల్లో మీకు ఈ వైసిపికి నూకలు చెల్లిపోతాయని, వచ్చే ప్రభుత్వ హయాంలో పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తామని అన్నారు.

**పద్మప్రియా రెడ్డి భూములు గురించి మాట్లాడలేదు**

తాను పద్మప్రియ రెడ్డి చేసిన వ్యవహారాలు పై గాని కొనుగోలు చేసిన భూములపై గాని విచారణ జరపమని నేను అడగలేదని, మీ కుమారుడు నేతృత్వంలో జరిగిన భూ కుంభకోణాలపై మాత్రమే జరపమని అడిగానని మూర్తి యాదవ్ జవహార్ రెడ్డి ని ఉద్దేశించి అన్నారు. త్రిలోక్, సుభాష్ లు ఎవరనేది విచారణ జరపించాలని డిమాండు చేశారు. వీళ్ళు ఎవరో మీకు తెలియదా? తెలియదని ప్రమాణం చేయగలరా? అని ప్రశ్నించారు.

వీరు తమతో ఒప్పందానికి రాని దళితులకు ఫ్రీ హోల్డ్ సర్టిఫికేట్ కోసం అప్లయ్ చేసినా రిజెక్ట్ చేయడం నిజం కాధా అని ప్రశ్నించారు. 'నిజంగా అర్హులైన వారికి ఫ్రీ హోల్డ్ సర్టిఫికెట్ లు ఎందుకు ఇవ్వలేదు అంటే వారి భూములు మీకు ఇవ్వలేదని వారికి ఇవ్వలేదా. స్వయంగా జవహర్ రెడ్డే డి ఓ లను భయపెట్టలేదా.' అని నిలదీశారు.

ఇప్పటికైనా నేను చేసిన ఆరోపణలు తప్పు అని నిరూపిస్తే తాను విశాఖ సీపీ దగ్గరికి వెళ్లి లొంగిపోతానని మూర్తి యాదవ్ సవాల్ విసిరారు. మొత్తం వ్యవహారంపై సిట్టింగ్ జడ్జి లేదా సీ బీ ఐ తో విచారణ జరిపించాలని డిమాండు చేశారు. అంతవరకూ ఈ జీ వోను రద్దు చేసి, జీ వో ప్రకారం చేసిన లావావేవీలను అబయన్స్ లో పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమం లో చోడవరం నియోజకవర్గ ఇంచార్జి పి వి స్ న్ రాజు, ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయ కర్త నాగలక్ష్మి చౌదరి పాల్గొన్నారు.

### కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

14 టేబుల్స్ వద్ద కౌంటింగ్ పూర్తయిన తర్వాత, ఆ రౌండ్ వివరాలు రిటర్నింగ్ అధికారి వెల్లడించిన తర్వాత మాత్రమే తదుపరి రౌండ్ కౌంటింగ్ ప్రారంభించాలని ఆయన తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కు నాలుగు టేబుల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కంట్రోల్ యూనిట్ల ఓట్ల లెకింపు పూర్తయిన తర్వాత వీవీ ప్యాట్ల లెకింపు ప్రారంభమవుతుందని , వీవీ ప్యాట్ల ఓట్ల లెకింపు ప్రక్రియ నిబంధనల ప్రకారం చేయాలని జాయింట్ కలెక్టర్ పేరొన్నారు.

కౌంటింగ్ నిర్వహించే సమయంలో అధికారులు, సిబ్బంది నిబంధనలను గుర్తించుకోవాలని, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని, కౌంటింగ్ హాల్లో అధికారులు, సిబ్బంది ప్రశాంతంగా వ్యవహరించాలన్నారు. ఎటువంటి సందర్భం ఎదురైనప్పటికీ లెకింపు ప్రక్రియ పకడ్బందీగా నమోదయ్యేలా చూసుకోవాలని, గందరగోళానికి గురి కావద్దన్నారు. అధికారులు కౌంటింగ్ ప్రక్రియలో ఓటు నమోదు వివిరాలకు సంబంధించి గోప్యత పాటించాలని సూచించారు. వీవీ ప్యాట్ స్లిప్పుల లెకింపు అప్రమత్తంగా చేయాలని, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆ స్లిప్పులను బ్లాక్ కవర్లలో భద్రపర్చి సీల్ చేయాలని, ఈ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని ప్రక్రియ మొత్తం వీడియోగ్రఫీ చేయాలని సూచించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. కేంద్రాల్లో అనధికార వ్యక్తులు అనుమతించబడరని, ప్రతీ ఒక్కరు ఐడెంటిటీ కార్డు ధరించాలని అన్నారు. పోటీ అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బంది అందరు కౌంటింగ్ హాల్ వద్దకు సకాలంలోకి చేరుకోవాలని తెలిపారు. ఆర్వో అనుమతి లేకుండా ఏ ఒక్కరూ బయటికి వెళ్లకూడదని పేర్కొన్నారు. ఏజెంట్లు వారికి కేటాయించిన టేబుల్ వద్ద మాత్రమే ఉండాలని , అధికారులు గమనించాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎవరికీ సెల్ ఫోన్ అనుమతి లేదని కౌంటింగ్ కేంద్రం వద్ద అవసరమైన తనిఖీ నిర్వహించి మాత్రమే లోనికి అనుమతి జరుగుతుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో సహాయక రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్ వైజర్లు, సహాయకులు, మైక్రో అబ్జర్వర్లు, ట్యాబ్యులేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# విశాఖ సమాచారమ్

బుధవారం 29-05-2024


## నేటి తరం పిల్లలు..

1)తల్లిదండ్రులు చెప్పినట్టు కారు, బండి తుడవమంటే తుడవరు..

2)మంచి నీళ్ళు, పాలు, కిరాణా సరుకుల కోసం బయటికి వెళ్ళమంటే వెళ్లరు..

3)లంచ్ బ్యాగ్ లు, స్కూల్ బ్యాగులు శుభ్రం చేసుకోరు..

4)కనీసం ఇంటి దగ్గర చిన్న చిన్న పనులలో సహాయం చేయరు.

5)రాత్రి 10 గంటలలోపు పడుకుని, ఉదయం 6 లేదా 7 గంటలలోపు నిద్ర లేవరు...

6)గట్టిగా మాట్లాడితే ఎదురు తిరగబడి సమాధానం చెబుతారు..

7)తిడితే వస్తువులను విసిరి కొడతారు.
8)ఎప్పుడయినా దాచుకోమని డబ్బులు ఇస్తే మనకు తెలియకుండా ఐస్ క్రీమ్స్, కూల్ డ్రింక్స్ , నూడుల్స్, ఫ్రెండ్స్ కి పార్టీలు, ఫ్రెండ్స్ కోసం గిఫ్ట్ లు కొనుగోలు చేస్తున్నారు..

9)ఆడపిల్లలు అయితే తిన్న కంచం కూడా కడగటం లేదు.

10)ఇల్లు ఊడ్చమంటే కోపాలు వచ్చేస్తున్నాయి..

11)అతిథులు వస్తే కనీసం గ్లాసేడు మంచి నీళ్ళు ఇవ్వాలన్న ఆలోచనలేని అమ్మాయిలు కూడా ఉన్నారు..

12)20 సంవత్సరాలు దాటినా చాలామంది ఆడపిల్లలకు వంట చేయడం రాదు..

13)బట్టలు పద్ధతిగా ఉండాలంటే ఎక్కడలేని కోపం వీరికి..

14)కల్చర్, ట్రెండ్, టెక్నాలజీ పేరిట వింత పోకడలు.వారిస్తే వెర్రి పనులు..మనమేం పిల్లలచేత అవన్నీ చేయించడం లేదు,

కానీ కారణం మనమే.ఎందుకంటే మనకు అహం, పరువు, ప్రతిష్టలు అడ్డొస్తున్నాయి.చూసేవాళ్లకు మనం మంచి హోదాలో ఉండాలి. రిచ్ లుక్, స్టేటస్ మెయింటైన్ చేయాలి అని భ్రమలో ఉన్నాం.

గారాబంతో పెరిగిన వారు మధ్యలో మారమంటే మారడం అస్సలు జరగదు.వారిని కష్ట పెట్టమని కాదు ఇక్కడ చెప్పేది

కష్టం గురించి తెలిసేలా పెంచండి

కష్టం, డబ్బు, సమయం, ఆరోగ్యం విలువ తెలియకపోతే. వారికి జీవితం విలువ తెలియదు. ప్రేమతో, గారాబంగా మనం చేస్తున్న తప్పుల వల్లే..కొందరు యువత 15 ఏళ్లకే సిగరెట్స్, మందు, బెట్టింగ్, డ్రగ్స్, దొంగతనాలు, రేప్ లు, హత్యలు చేస్తున్నారు.. మరికొంతమంది సోమరిపోతులా తయారవుతున్నారు.

అభినయాలు కనపడడం లేదు, అణకువగా ఉండటం రాదు, సంస్కృతి, సంప్రదాయాలు పట్టించుకోవడం లేదు..

ఇలాగే ఉంటే కొంత కాలానికి తల్లిదండ్రులను గౌరవించే పద్ధతి కూడా లేకుండా పోయినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు..భార్యకు వంట వండటం సరిగా రాదని నేటి యువత బిర్యానీలు, కర్రీ పాయింట్ ల వెంట పడుతూ చిన్న వయసులోనే గ్యాస్టిక్ అల్సర్, గాల్ బ్లాడర్ స్టోన్స్ , కిడ్నీ స్టోన్ ల బారిన పడుతున్నారు..మరొక ఫ్యాషన్ ఏమిటంటే పెరుగు మజ్జిగ తీసుకుంటే వాంతులు చేసుకోవడం.కొన్ని ఆహార పదార్థాలు ఎంత ఆరోగ్యకరమైన కూడా వాళ్లకు అనవసరం.

కాలేజీ పిల్లలయితే సరిగ్గా ఒక పిడికిలి పట్టేంత టిఫిన్, లంచ్ చిన్న బాక్సు రైస్.. చాలామంది ఫ్రూట్స్ అసలు తినరు.

గర్భవతులైన తరువాత వారి బాధలు వర్ణనాతీతం.టోటల్ మెడిసిన్ మీద డిపెండ్ అవడం, 100 లో 90 మంది సిజేరియన్ ద్వారా పిల్లల్ని కంటున్నారంటే వారి శారీరక పటుత్వం ఎంత పడిపోయిందో ఆలోచించండి.

అలా ఉంటే పుట్టే పిల్లలు కూడాఏదో ఒక జన్యులోపంతో పుడుతున్నారు. 3వ తరగతి పిల్లాడికి సోడాబుడ్డి లాంటి కళ్ళద్దాలు. 5వ తరగతి వారికి అల్సర్, బీపీలు. 10 వ తరగతి దాటేలోపు ఎన్నో ఆరోగ్య సమస్యలొస్తున్నాయి.వీటన్నికి కారణం మనం. మన పిల్లలను సరైన పద్ధతిలో పెంచకపోవడమే.అందుకే తల్లిదండ్రులు మారాలి.

రేపటి సమాజానికి ఏమి నేర్పుతున్నామో ఒక్కసారి ఆలోచన చేయండి.

సంస్కృతి సాంప్రదాయం అంటే ఏమిటి...?

కేవలం గుడికి వెళ్లి పూజలు, ప్రార్థనలు చేసి మన సంస్కృతి సాంప్రదాయం అని పిల్లలకు అలవాటు చేస్తున్నాము. అది మాత్రమే కాదు.సాంప్రదాయం అంటే అలా అనుకోవడం కొంత పొరపాటు..

పిల్లలకు..

బాధ్యత, మర్యాద, గౌరవం, కష్టం, నష్టం, ఓర్పు, సహనం, దాతృత్వం, ప్రేమ, అనురాగం, సహాయం, సహకారం, నాయకత్వం, మానసిక ధృఢత్వం, కుటుంబ బంధాలు, అనుబంధాలు, దైవ భక్తి, దేశ భక్తి.

కొంచెం కష్టమైనా సరే ఇవి తప్పక చిన్న వయసులోనే పిల్లలకు అలవాటు చేయాలి.మంది కోసం బ్రతకద్దు మన ఆరోగ్యం,ఆనందం కోసం న్యాయంగా బ్రతుకుదాం.

ఇవన్ని అలవాటు అయితే ఆరోగ్యం, మానసిక పరిస్థితి, సామాజిక స్పృహ, ఉత్తమ జీవన విధానం వారికి అందించిన వారమవుతాం.భావితరాల పిల్లల కోసం ,పిల్లలను మార్చే బాధ్యత మన అందరిపైనా ఉంది.

## ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** దివంగత ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్ టి రామారావు 101 వ జయంతి వేడుకలు భీమిలి ప్రాంతం లో మంగళవారం ఘనంగా జరిగాయి. స్థానిక గంటా శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్న పార్టీ నాయకులు ఎన్ టి ఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కేక్ ను కత్తిరించి కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భం గా నాయకులు మాట్లాడుతూ పేదల బాగుపడాలనే పార్టీ పెట్టి రాష్ట్రం లో పేదల సంక్షేమానికి శ్రీకారం చుట్టిన తొలి ముఖ్యమంత్రి దివంగత ఎన్ టి రామారావు అని, ఆయన వాళ్ళే నేటికి రాష్ట్రం లో పేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు పార్టీ భీమిలి మండల శాఖ అధ్యక్షులు డి ఏ ఎన్ రాజు, గాడు వెంకటప్పడు సి హెచ్ విజయ్ బాబు, యారబాల అనిల్ ప్రసాద్,కొక్కిరి అప్పన్న, మారోజు సంజీవ్ కుమార్, నియోజకవర్గ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకొన్న వంటల పోటీలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక సెకెండ్ వార్డ్ జీవీఎంసీ ప్రాథమికోన్నత పాఠశాల లో మంగళవారం నిర్వహించిన వంటల పోటీలు ఆకట్టుకొన్నాయి.పిఎం పోషణ్ కార్యక్రమం లో భాగం నిర్వహించిన గోరుముద్ద కార్యక్రమం ను మండల విద్యాశాఖాధికారిణిలు(1,2) ఎం శివరాణి,జయప్రదలు ప్రారంభించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ గోరుముద్ద పథకం ఉద్దేశ్యం ప్రకారం ప్రతి విద్యార్థి పాఠశాలలోనే క్రమం తప్పకుండా భోజనం చేయాలని వారు సూచించారు. దీనిలో భాగం గా పాఠశాలల్లో ప్రతి రోజు విద్యార్థులకోసం వంటా వార్పు ను ఉద్దేశించే మంగళవారం వంటల పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరంవివిధ పాఠశాలల నుండి వచ్చిన సుమారు 75 మంది వంటవారు తమ ప్రవీణ్యత తో రుచికరమైన వంటలను చేసారు పోటీలో గెలుపొందిన వారికి ఎంఈఓలు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరాహలక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న జస్టీస్ సందీప్ మెహతా దంపతులు



**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** శ్రీ జస్టిస్ సందీప్ మెహతా దంపతులు ( జడ్జ్ సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా) శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ శ్రీనివాస్ మూర్తి ఆలయ ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు వేద పండితులు నాదస్వర వేదమంత్రాలతో స్వాగతం పలికి ముందుగా శ్రీ జస్టిస్ సందీప్ మెహతా దంపతులచే కప్పస్తంభము ఆ లింగనము చేయించి తదుపరి నాదస్వర వేదమంత్రాలతో బేడా ప్రదక్షిణ కావించి స్వామివారి అంతరాలయ దర్శనం తదనంతరం అమ్మవారి దగ్గర

పూజలు చేయించి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు స్వామివారి విశిష్టతను తెలియజేశారు తరువాత వేద పండితులచే వేద ఆశీర్వచనము అనంతరము స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి ఈవో శ్రీనివాసమూర్తి స్వామివారి పటము ప్రసాదాలను అందజేశారు.

## సంబల్పూర్-కాచిగూడ - సంబల్పూర్ వేసవి ప్రత్యేక రైళ్ల రద్దు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తక్కువ ఆక్యుపెన్సీ కారణంగా దిగువ వివరించిన విధంగా కింది రైళ్లు రద్దు చేయబడతాయి

1. 17.06.2024 మరియు 24.06.2024 తేదీలలో సంబల్పూర్ నుండి బయలుదేరే రైలు నెం, 08325 సంబల్పూర్-కాచిగూడ సమ్మర్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడుతుంది. (2 పర్యటనలు)

2. 18.06.2024 మరియు 25.06.2024 తేదీలలో కాచిగూడ నుండి బయలుదేరే రైలు నెం, 08326 కాచిగూడ-సంబల్‌పూర్ సమ్మర్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రద్దు చేయబడుతుంది. (2 పర్యటనలు).

## 33 వ వార్డులో ఎన్ టి ఆర్ 101 జయంతి వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రుల అభిమాన నటుడు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101 జయంతి వేడుకలు మంగళవారం జీవీఎంసీ 33 వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విశాఖ టిడిపి పార్లమెంట్ పార్టీ ఉపాధ్యక్షుడు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, జీవీఎంసీ 33 వ వార్డు క్లస్టర్ ఇన్చార్జ్,టిడిపి రాష్ట్ర గవర బీసీ సామాజిక వర్గం సాధికారక సమితి సభ్యురాలు తిరుమల దేవి చక్రవర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి జోహార్ ఎన్టీఆర్ నినాదాలతో ఘన నివాళులు అర్పించారు. అనంతరం అధికసంఖ్యలో హాజరైన వార్డు నాయకులు, కార్యకర్తలు అభిమానుల సమక్షంలో జన్మదిన కేకును కట్ చేసి అభిమానులకు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా లివిల్లూరి చక్రవర్తిలి మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు 33 వ వార్డులో అన్న నందమూరి తారకరామారావు 101 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించామన్నారు.తెలుగువారి ఆరాధ్యదైవం ఎన్టీఆర్ అని, రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడని, ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలనే అందరూ అవలంబిస్తున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అన్న అని పిలిపించుకున్న ఏకైక నేత ఎన్టీఆర్ అని కొనియాడారు.రాజకీయాలకు సరికొత్త నిర్వచనం చెప్పిన నేత ఎన్టీఆర్ అని, ఎన్టీఆర్‌తోనే తెలుగువారి సత్తా ప్రపంచానికి తెలిసిందని చక్రవర్తి అన్నారు. అనంతరం స్వర్గీయ నందమూరి తారక రామారావు వీరాభిమాని మేడ అప్పలరాజును సాలువతో సత్కరించి డం జరిగింది. రామారావు 301 సినిమాలు నటించగా అందులో 101 సినిమాలు స్టిల్స్‌తో రాజు ప్రచురించిన పుస్తక ఆవిష్కరణ చేసి ఆ యొక్క పుస్తకాలను వార్డులో ఉన్న ఎన్టీఆర్ అభిమానులకు తెలుగుదేశం కార్యకర్తలకు , అక్కచెల్లెమ్మలకు, అన్నదమ్ములకు పంచడం జరిగింది.

ఈ కార్యక్రమంలో 33 వ వార్డ్ టీడీపీ అధ్యక్షుడు బంటుపిల్లి సూర్యనారాయణ, కొల్లి శ్రీనివాసు,గందా సత్య,ఎం ధనలక్ష్మి వార్డు బూత్ ప్రెసిడెంట్లు డి శాంతి, ఎల్ కనకదుర్గ, పి ఆదినారాయణ, పి మీనాక్షి, ఎస్ మాధవి,జి భరత్ కుమార్,ఎం రామలక్ష్మి, సిహెచ్ వెన్నెల,జి అరుణ, ,జి రాణి, గౌరీ, భారతి, ఎంవి రెడ్డి, సల్మా , యశోద, సాయి లక్ష్మి , రజిని, నరసయ్యమ్మ, ధన, దుర్గ , అరుణ, మంగరత్నం, ఆదినారాయణ , ఉదయ్,లక్ష్మి, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు బర్రి కోదండరావ్,మంగ శంకర్రావు, కనకళ భాస్కరరావు,సూరిశెట్టి శంకర్రావు,పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొని ఎన్టీఆర్ కు నివాళులు అర్పించారు.

## ఏపీలో చీప్ లిక్కర్ పై వైఎస్ జగన్ వెర్షన్ ఇదే!

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో 2019 ఎన్నికల అనంతరం వైఎస్ జగన్ ప్రభుత్వంపై ప్రధానంగా వినిపించిన ఆరోపణల్లో లిక్కర్ బ్రాండ్ల అంశం ప్రత్యేకం అనే చెప్పాలి. ప్రధానంగా ఏపీలో వినిపించిన బ్రాండ్ల పేర్లు గతంలో ఎప్పుడూ, ఎవరూ వినలేదనే కామెంట్లు వినిపించేవి. ఇదే సమయంలో... ఏపీలో దొరికే బ్రాందీ, విస్కీ, బీర్ల పేర్లపై ట్రోలింగ్స్ కూడా గట్టిగా జరిగేవి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై జగన్ స్పందించిన సంగతి తెలిసిందే.

అవును... గత 5 సంవత్సరాలుగా సీఎం జగన్ ప్రభుత్వంపై ప్రధానంగా వినిపించిన ఫిర్యాదు మద్యం నాణ్యత గురించిన సంగతి తెలిసిందే. ఇందులోభాగంగా... ఏపీలో సరఫరా అవుతున్న నాసిరకం మద్యం తాగి వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఈ వ్యవహారంపై ఏపీ అసెంబ్లీలోనూ పెద్ద దుమారమే లేవగా.. దీనిపై జగన్ ఫుల్ క్లారిటీ ఇచ్చారు కూడా.

ఏపీలో చీప్ లిక్కర్ వ్యవహారంపై ప్రశ్నించగా, జగన్ వ్యక్తిగత అభిప్రాయంతో కలిపి స్పందించారు. ఇందులో భాగంగా... తాను వ్యక్తిగతంగా మద్యం తాగనని.. ప్రజలు కూడా మద్యం సేవించాలని తాను కోరుకోనని తెలిపారు. ఇదే సమయంలో.. రాష్ట్రంలో మద్య నియంత్రణ విధానానికి తాను కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఏ విధంగానైనా దానిని అమలు చేయాలనుకుంటున్నట్లు తెలిపారు.

ఇలా 2019 ఎన్నికల సమయంలో చెప్పిన వాగ్దానానికే జగన్ 2024లోనూ కట్టుబడగా... తాను అధికారంలోకి వస్తే మాత్రం నాణ్యమైన మద్యాన్ని తక్కువధరకే అందిస్తానని టీడీపీ అధినేత చంద్రబాబు ఏపీ ప్రజలకు బలమైన హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

ఇదే విషయాలపై గతంలోనూ అసెంబ్లీలో స్పందించిన జగన్... గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ప్రస్తుత ప్రభుత్వానికి రుద్దే ప్రయత్నం జరుగుతోందని చెప్పిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... రాష్ట్రంలో 20 డిస్టిలరీలకుగానూ 14 డిస్టిలరీలకు అనుమతి ఇచ్చిన పాపం చంద్రబాబుదేనని, 2019 తర్వాత ఒక్క డిస్టిలరీకి గానీ, ఒక్క బ్రూవరీకిగాని తమ ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని తెలిపారు.


Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించు కోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED ® HEALTH AND HAPPINESS

Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

## టీడిపి అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వవిఖ్యాతనట సార్వభౌమ కీర్తిశేషులు నందమూరి తారక రామారావు 101 జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో మంగళవారం అత్యంత ఘనంగా కార్యక్రమంలో ముందుగా జనసేన నేత మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు ఎన్టీఆర్ విగ్రహానికి గజమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కేకేవిఏ నారాయణరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథి కూటమి జనసేన అభ్యర్థి కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ నిజ జీవితంలో ద్విపాత్రాభినయం చేసిన మహనీయుడు ఆంధ్రుల ఆరాధ్య దైవం తెలుగువాడి ఉనికిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమకి చలనచిత్ర రంగంలో రాజకీయ ప్రజా జీవితంలో ప్రముఖ పాత్ర వహించి దేశ రాజకీయాలను శాసించిన మహనీయులు ఎన్టీ రామారావు కి భారతరత్న అవార్డు ఇప్పటికీ ప్రకటించుకోవడం శోచనీయమన్నారు .వచ్చే 102 వ జన్మదినం నాటికి ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి చంద్రబాబు పవన్ కళ్యాణ్ మోడీ నాయకత్వంలో భారతరత్న ఇచ్చు తీరుతారని రామకృష్ణ ఆశాభావం వ్యక్తపరిచారు. జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి వద్ద నాగ జగదీశ్వరరావు అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ తదితరుల ప్రసంగంలో భారతరత్న ఇవ్వాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు కడిమిశెట్టి నరసింగరావు కాంద్రేగుల సత్యనారాయణ కోట్ని బాలాజీ కోట్ని ఉమా కాయల ప్రసన్నలక్ష్మి బీశెట్టి హేమా బొడ్డేడ మురళి ఉగ్గిని రమణమూర్తి కొణతాల శ్రీనివాసరావు కాయల మురళి షేక్ బాబర్ దాడి పెంటారావు పచ్చికూర రాము కొణతాల రత్నకుమారి కరణం శ్రీనివాసరావు డీవీవి అప్పారావు సిరసపల్లి సన్యాసిరావు మేడిశెట్టి నూకరాజు పెంటకోట వెంకటరమణ కొణతాల కారుబాబు తదితరులు పాల్గొన్నారు.

## డివిఆర్ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగు చలనచిత్ర పరిశ్రమలో విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, దివంగత ముఖ్యమంత్రి, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు 101 వ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మీనారాయణ నగర్ లో గల డివిఆర్ కార్యాలయం లో మాజీమంత్రి దాడి వీరభద్రరావు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి దాడి మాట్లాడుతూ ఆనాడు సినీ పరిశ్రమలో ధ్రువతారలా వెలుగుతున్న సమయంలోనే ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో 1983లో తెలుగుదేశం పార్టీని స్థాపించి, ప్రభుత్వాన్ని తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ పార్టీ నాయకులకు ప్రత్యేకంగా శిక్షణా తరగతులు నిర్వహించే వారని వాటిలో నేర్పిన క్రమశిక్షణ వల్లనే నాయకులు ఇప్పటికీ క్రమశిక్షణతో ఉంటున్నారని వారిని అనుసరిస్తున్న ప్రతీ కార్యకర్త ఆనాటి నుండి నేటి వరకు ఎంతో క్రమశిక్షణతో మెలుగుతున్నారని, అవినీతికి తావు లేకుండా ప్రజాసేవ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో దాడి రత్నాకర్ మాట్లాడుతూ ఎన్టీ రామారావు కార్యకర్తల శ్రేయస్సుకోసం భీమా సౌకర్యాన్ని తీసుకువచ్చారని దానిని అనంతరం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ముందుకు తీసుకువెళ్తున్నారని అన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అని నమ్మి ప్రజాసేవ చేసిన మహానుభావుడు ఎన్టీఆర్ అని అన్నారు. త్వరలోనే మన అనకాపల్లిలో కూడా ప్రత్యేక శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి పూర్వం నుండి ఉన్న సీనియర్ కార్యకర్తలను సత్కరించుకోవడం జరుగుతుందని అన్నారు. దాడి వీరభద్ర రావు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసే సమయంలో అనకాపల్లి ప్రాంతంలో అత్యధిక సంఖ్యలో ఎన్టీఆర్ పేరు మీద శాశ్వత నిర్మాణాలు చేపట్టడం జరిగిందని అన్నారు. . ఈ కార్యక్రమంలో కర్రి దివాకర్,కాయల మురళి, వుగ్గిన రమణమూర్తి, నిమదాల సన్యాసినాయుడు, కోటేశ్వరరావు, ఓమి సత్తిబాబు, వేగి దొర బాబు, బొడ్డపాటి చిన్న రాజా రావు మల్ల రాజా, కాంద్రేగుల కృష్ణ అప్పారావు, కొణతాల సత్యనారాయణ, కోటిపల్లి జేజి బాబు, విల్లూరు రమణ, బొడ్డేటి శంకర్రావు, విల్లూరి రాము, ఇంటి తాతారావు, రాపేటి తాతారావు, మొల్లి రమణబాబు, పెంటకోట రాము మల్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101 జయంతిని ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు మాట్లాడుతూ తెలుగు సినిమా రంగాన్ని, దేశ రాజకీయ రంగాన్ని మలుపు తిప్పి నూతన చరిత్రకు నాంది పలికిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడనాగేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్టీఆర్ రాజకీయరంగ ప్రవేశం ఒక సంచలనమని అన్నారు. పేదలకు అనేక సంక్షేమ పథకములు అమలు చేసిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ కు భారతరత్న ఇచ్చి గౌరవించాలని డిమాండ్ చేశారు. అనంతరం 250 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు లాలం భవాని భాస్కర్, ఎలమంచిలి మున్సిపాలిటీతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొర్ల నానాజీ, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ధూళి రంగనాయకులు, సీనియర్ తెదేపా నాయకురాలు ఆడారి మంజు,రాంబిల్లి మండలం తెదేపా మండల అధ్యక్షులు వసంతవాడ దినబాబు, రాజాన రమేష్, జనప రెడ్డి నర్సింగరావు, ఆడారి ఆదిమూర్తి, ఆడారి రమణబాబు, ఎం. బాపు నాయుడు, మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి తారకరామారావు జయంతి వేడుకలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బోనెల విజయచంద్ర ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు, యుగపురుషుడు నందమూరి తారక రామారావు 101 వ జయంతి తెలుగువారు ఎక్కడున్నా గర్వముగా చెప్పుకునే వ్యక్తి నందమూరి తారక రామారావు , బోనేల విజయచంద్ర తారక రాముని గురించి కొనియాడారు. తెలుగుదేశం వ్యవస్థాపకులు నందమూరి రామారావు 101 జయంతిని పురస్కరించుకొని ఉమ్మడి పార్టీ నాయకులు కు అభిమానులకు పార్టీ కార్యకర్తలకు తెలుగుదేశం కుటుంబ సభ్యులకు నా యొక్క హృదయపూర్వక శుభాభి వందనములు త్వరలో ఎన్నికల రిజల్ట్ ఉన్నందున ఆంధ్ర రాష్ట్రము బాగుపడి సర్వేజనా సుఖినోభవంతు అనే విధముగా ఉండాలి అంటే మళ్ళీ ఉమ్మడి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని అన్నగారైన నందమూరి తారక రామారావు గారిని మనస్ఫూర్తిగా స్మరించుకుంటూ పార్వతీ పురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు.

ఈ వేడుకల్లో ఉమ్మడి పార్టీ నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.

## ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీకి ఒక ప్రత్యేకత ఉంది



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** చిరస్మరణీయుడు ఎన్టీఆర్ అని శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవి రావు అన్నారు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు 101వ జయంతి సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు ఈ సందర్భంగా చిరంజీవిరావు మాట్లాడుతూ ఎన్టీ రామారావు ఈ రాష్ట్ర ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నాడు తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తు చేశారు తెలుగుదేశం పార్టీని స్థాపించిన కొద్ది రోజులకే అధికారంకు వచ్చిందని చెప్పారు ముఖ్య మంత్రిగా అనేక సంక్షేమ కార్యక్రమాలు పథకాలు రూపకల్పన చేసి రాష్ట్ర ప్రజలకు అందజేసి ప్రజల హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచి పోయారని అన్నారు వచ్చే జయంతిని అధికారికంగా నిర్వహిస్తామని చెప్పారు మాజీ శాసన సభ్యులు గాజువాక ఉమ్మడి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీకి ఒక ప్రత్యేకత ఉందని అన్నారు ఎన్టీ రామారావు ఈ ఆశయంతో అయితే పార్టీని స్థాపించారు అదే ఆశయంతో ఈరోజు వరకు కూడా తెలుగుదేశం పార్టీ పయనిస్తుందని అన్నారు

ఈ కార్యక్రమంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జ్ సీతంరాజు సుధాకర్ జివిఎంసి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు జిల్లా ప్రధానకార్యదర్శి పోలమరశెట్టి శ్రీనివాస్ రాష్ట్ర పార్టీ నాయకులు లోడగలకృష్ణ, పుచ్చా విజయ్ కుమార్ కేదారి లక్ష్మి బొడ్డేటి మోహన్, పులి రమణ రెడ్డి,మజ్జి త్రినాధరావు, దాసన సత్యనారాయణ, కోయిలాడ వెంకటేష్, ఈతలపాక సుజాత, గొర్లె అప్పారావు, వలిశెట్టి తాతాజీ, అబ్దుల్ చిన్న రెహమాన్, నడిగట్ల శంకర్రావు,అనసూయ మధు, జహ్రోరూల్లా, తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు అనంతరం కార్యాలయం ఆవరణలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.


## హనుమాన్ జయంతికి భారీ ఏర్పాట్లు

### ఆలయ వ్యవస్థాపకులు ఆడారి ఆదిమూర్తి

**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** హనుమాన్ జయంతి సందర్భంగా భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు మంచ ముఖ ఆంజనేయ స్వామి ఆలయ వ్యవస్థాపకులు ఆడారి ఆదిమూర్తి అన్నారు.


ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 1తేదీ శనివారం హనుమాన్ జయంతి మహా పర్వదినం సందర్భంగా పడమట గడ్డ దగ్గర వేంచేసియున్న ఆంజనేయ స్వామి వారి కి ప్రత్యేక కార్యక్రమములు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ యొక్క ఆలయంలో గత 15 సంవత్సరముల నుండి స్వామివారి ఉత్సవములు అతి వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు కన్నేపల్లి శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకములు, తమలపాకులతో విశేష అర్చన, సింధూరంతో కుంకుమార్చన జరుగుతాయని తెలిపారు. ఆరోజు మధ్యాహ్నం భక్తులకు భారీ అన్న సమారాధన జరుగుతుందని అన్నారు. సాయంత్రం ఆలయం వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కావున ఈ యొక్క కార్యక్రమంలో భక్తులందరూ విచ్చేసి స్వామివారిని దర్శించుకోవాలని తెలిపారు.

## సీఎం రమేష్ కార్యాలయం లో ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, పద్మశ్రీ, డాక్టర్, నటరత్న స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా అనకాపల్లి పట్టణంలో ఉన్న ఎం.పీ అభ్యర్థి సీ.ఎం రమేష్ కార్యాలయం లో జిల్లా కూటమి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా భాజపా జిల్లా అధ్యక్షులు పరమేశ్వరారావు, సీనియర్ నాయకులు కాటా రమేష్ మాట్లాడుతూ సీ.ఎం రమేష్ ఆదేశాలు మేరకు ఘనంగా వేడుకలు నిర్వహిస్తున్నాం అని, క్రమ శిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి, ప్రజలకు మంచి చేయాలనే తపనే ఒక సామాన్య రైతు బిడ్డ అయిన తారక రాముడిని మహా నాయకునిగా తీర్చిదిద్దాయి. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అని త్రికరణ శుద్ధిగా నమ్మిన ఎన్టీఆర్.తెలుగుదేశం పార్టీ స్థాపనతో దేశంలోనే మొదటిసారిగా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారు. పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వడమే అధికారానికి అర్థం అని చెప్పి, ఆచరించి చూపారు. సంక్షేమంతో పాటే అభివృద్ధి, పాలనా సంస్కరణలకూ బాటలు వేశారు. ప్రజల వద్దకు పాలనతో పాలకుడు అంటే ప్రజలకు సేవకుడు అని ఎన్టీఆర్ చాటి చెప్పారు. ప్రజల అభ్యున్నతే ఏకైక లక్ష్యంగా పనిచేసి అన్ని వర్గాలకు ఆత్మబంధువు అయ్యారు. పేదరికం లేని రాష్ట్రం కోసం, తెలుగు జాతి వైభవం కోసం ఎన్టీఆర్ తన జీవితాన్ని అంకితం చేశారు అని తెలుగు ప్రజలకు సంక్షేమం అంటే తారక రామారావు నేటికి కూడా గుర్తుకొస్తారని కొనియాడారు. కార్యక్రమం లో కోట్ల శ్రీనివాస్ ,కొండలరావు మాస్టర్, పూడి పరదేశీ నాయుడు , చంద్రశేఖర్, వెంగలరావు, క్రాంతికుమార్ , కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న జవహర్ రెడ్డిని చీఫ్ సెక్రటరీ పదవి నుండి తొలగించండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సుమారు 800 వందల ఎకరాల అసైన్డ్ భూములను సొంత మనుషులకు కట్టబెట్టి భారీ ఎత్తున అవినీతికి పాల్పడినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డిని తక్షణం ఎన్నికల కమిషన్ బదిలీ చేయాలని తెలుగు దేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు కేంద్రం ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేశారు.సీఎస్ జవహర రెడ్డి పెద్ద ఎత్తున బినామీ పేర్లతో భూములు కొనుగోలు చేసినట్లు తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్నారని జీవీఎంసీ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ తీవ్ర ఆరోపణలు సీఎస్‌కు వ్యతిరేకంగా ఆరోపణ చేయడంతో పాటు వాటికి సి ఎస్ జవహర రెడ్డి సవాళ్లకు కట్టుబడి ఉన్నానని మూర్తి యాదవ్ ప్రకటించినప్పటికి సిఎస్ నిరూపించుకోవాల్సిన అవసరం ఉన్నప్పటికీ మూర్తి యాదవ్ పై పరువు నష్టం దావా వేస్తామని బెదిరించడం చూస్తుంటే ముందు చూపుగానే అసైన్డ్ భూములు పై ప్రభుత్వం జీవో నెంబర్ 596 చేయడంలో ఉత్తరాంధ్రలో అసైన్డ్ భూములు కొనుగోలు చేయడానికి ఒప్పందాలకు కుదుర్చుకునే అధికారులను బెదిరించి వారికి అనుగుణంగా బినామీ పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఇటువంటి వ్యక్తి ప్రధాన కార్యదర్శిగా కొనసాగితే జూన్ 4వ తేదీన జరగబోవు పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల ఓటింగ్ సజావుగా సాగుతుందని నమ్మకం సడలిపోయిందని, అత్యున్నత స్థానంలో ఉన్న అధికారి అవినీతి కుంభకోణంలో చిక్కుకున్న ఆయన హయాంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ స్వేచ్ఛగా, న్యాయబద్ధంగా జరుగుతుందని నమ్మకం రాజకీయ పార్టీల్లో కలగడం లేదని తక్షణం కేంద్రం ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి పదవి నుండి బదిలీ చేయాలని ఆయన ఆయన హయాం లో జరిగిన అసైన్డ్ భూములు కుంభకోణం పై సిబిఐ విచారణ ఆదేశించాలని,ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో పరిపాలన అధికారాలన్నీ ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఉన్నందున తక్షణం ఈయనపై చర్యలు తీసుకోవాలని వెంకటరావు కేంద్రం ఎన్నికల సంఘాన్ని కోరారు.

## భక్తిశ్రద్ధలతో పరశురామునికి అర్చన



**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం శ్రీ రామనారాయణం శ్రీమద్రామాయణ ప్రాంగణంలో వారధి - రామనారాయణం - ధనుర్విద్య అనే పేరుతో ఏర్పాటుచేసిన ధనుర్విద్యలో శిక్షణాకార్యక్రమం ఈరోజు ప్రారంభమైంది . ధనుర్వేదం మరియు ధనుర్విధ్య శిక్షణలో నిపుణులు, ఉపాసకులు, ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ ధనుర్వేదం వ్యవస్థాపకులు విభాకర్ తివారీ గురూజీ ఆధ్వర్యంలో ధనుర్విద్య 3 రోజుల నివాస శిక్షణా శిబిరం క్లాసుల ప్రారంభం సందర్భంగా శ్రీ పరశురామ స్వామివారికి అర్చన జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్‌సిఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణిలకు, రోగులకు పండ్లు,రొట్టెలు పంపిణీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** టీడీపీ వ్యవస్థాపకులు , తెలుగు ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక స్వర్గీయ నందమూరి తారకరామారావు 101వ జయంతి సందర్భంగా అనకాపల్లి ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రిలో గర్భిణి స్త్రీలకు, రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ టీడీపి పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు పాల్గొని పళ్ళు రొట్టెలు పంపిణీ చేశారు .ఈ సంధర్భంగా ఆసుపత్రి ఆవరణలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## రాండమైజేషన్ ద్వారా కౌంటింగ్ సిబ్బంది కేటాయింపు



**విజయనగరం:** జూన్ 4 న జరగనున్న సాధారణ ఎన్నికల కౌంటింగ్ కు అవసరమగు సిబ్బందిని రాండమైజేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మంగళవారం ఆయా నియోజకవర్గాలకు కేటాయించారు. ఇందుకు గానూ 289 మంది కౌంటింగ్ సూపర్ వైజర్లను , 340 మంది కౌంటింగ్ అసిస్టెంట్లను, 343 మంది మైక్రో అబ్జెర్వర్లను కలిపి మొత్తం 972 మందిని రాండమైజేషన్ ద్వారా కలెక్టర్ కేటాయించారు. ఈ కార్యక్రమంలో జె సి కార్తీక్, డి.ఆర్.ఓ అనిత, డి.ఐ.ఓ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వంశీకృష్ణ క్యాంప్ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రతీకా ఎన్టీఆర్ అని దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మంగళవారం వంశీకృష్ణ క్యాంప్ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ నాటి రోజులలో ఆంధ్రులకు జరుగుతున్న అన్యాయం భవిష్యత్తులో జరగకూడదని ఆలోచించి తెలుగుదేశం పార్టీని స్థాపించారని చెప్పారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి ఢిల్లీ నడి వీధులలో తెలుగువారి వాణి ని వినిపించి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. ఆయన చేసిన సేవలు అజరామరం అని అన్నారు. తెలుగువారి ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. కార్యక్రమంలో బయ్యాన సునీల్ తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ కె గోపాల్ రెడ్డి కండి పిల్లి శ్రీధర్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూన్ 2న దుర్గారావు మెమోరియల్ టోర్నీకి సహాయ సహకారాలు అందించిన గంట్ల శ్రీను బాబు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రెండేళ్ల క్రితం అకాల మరణం చెందిన జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపక అధ్యక్షుడు క్రీ"శే" సోడిశెట్టి దుర్గారావు రెండవ వర్థంతి సందర్భంగా దుర్గారావు 2024 మెమోరియల్ క్రికెట్ టోర్నీ జూన్ 2న నిర్వహిస్తున్నట్లు జేశాఫ్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వాల్మీకి నాగరాజు తెలిపారు. వి జె ఎఫ్ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు తెలియజేశారు. ఈ టోర్నీకి జాతీయ జర్నలిస్ట్ సంఘం కార్యదర్శి, సింహాచలం దేవస్థానం ధర్మకర్త మండల సభ్యుడు గంట్ల శీను బాబు, అలాగే పెన్ అసోసియేషన్ జర్నలిస్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి లోకేష్ కుమార్, కమిటీ సభ్యులు సహాయ సహకారాలు అందించారని వాల్మీకి నాగరాజు తెలియజేశారు, ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ అకాల మరణం చెందిన సోడిశెట్టి దుర్గారావు రెండో వర్ధంతి జూన్ రెండవ తేదీన అక్కయ్యపాలెం పోర్ట్ స్టేడియంలో నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నామని, అందులో కళాకారుల టీము, ప్రొఫెషనల్ వీడియో గ్రాఫర్స్ ఫొటో గ్రాఫర్స్ టీం, జర్నలిస్టులు టీములు కలిపి నాలుగు టీములు పాల్గొం టారని. వచ్చిన క్రీడాకారులకి అల్పా హారం భోజనం వసతి కూడా కల్పిం చాము అని జర్నలిస్టులు అందరూ విచ్చేసి ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని అలాగే లెన్స్ హార్ట్ అధినేత వివి నాయుడు మరియు డాక్టర్ ఫణిందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది జర్నలిస్టు మిత్రులు కూడా దానిని కూడా సద్విని యోగం చేసుకోవాలని కోరుకుంటు న్నామని ఆయన తెలియజేశారు. అలాగే ప్రతి సంవత్సరం దుర్గారావు వర్ధంతిని చేస్తున్న వాల్మీకి నాగరాజుని మిత్రులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో టోర్నీలో పాల్గొంటున్న టీం కెప్టెన్సు మరియు క్రీడాకారులు, జర్నలిస్ట్ మిత్రులు,జేశాఫ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పుణె కేసులో పోలీసుల కు అడ్డంగా దొరికిపోయిన డాక్టర్లు



పుణెలో ఓ సంపన్న బాలుడు తప్పతాగి హైస్పీడు కారుతో యాక్సిడెంట్ చేసి ఇద్దరు టెకీల ప్రాణాలు తీసిన కేసులో కీలక విషయాలు వెలుగు చూస్తున్నాయి. తాజాగా నిందితుడి రక్తనమూనాలు మార్చేసేందుకు డబ్బును ఎలా, ఎంత ఎన్ని చేతులు మారాయన్న విషయం బయటపడింది. ప్యూన్‌గా పనిచేసే అతుల్ ఘట్‌కాంబ్లే ఈ మొత్తం వ్యహారానికి మధ్యవర్తిగా వ్యవహరించినట్లు తేలింది. అంతేకాదు.. పోలీసులు వీరిని ముందే అనుమానించి కౌంటర్ ఆపరేషన్ నిర్వహించగా వైద్యులు అడ్డంగా దొరికిపోయారు. ఈ కేసులో ఇప్పటికే సాసూన్ ఆస్పత్రి వైద్యులు అజయ్ తావ్‌రే, శ్రీహరి హల్నోర్, అతుల్‌ను అరెస్టు చేశారు.

**ఏకంగా డాక్టర్ల రక్తనమూనాలే..**

ప్రమాదం జరిగిన రోజు డాక్టర్ తావ్‌రే, నిందితుడి తండ్రి ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా నిందితుడి రక్తనమూనాలను మార్చేస్తే భారీ మొత్తం ఇచ్చేందుకు డీల్ కుదిరింది. ఈ నేపథ్యంలో తావ్‌రే తన ప్లాన్ కూడా అతడికి వివరించాడు. నిందితుడైన బాలుడి రక్త నమూనాలకు బదులు వేరే డాక్టర్ నమూనాలను ఆ స్థానంలో పెడతామని వెల్లడించాడు. వైద్య పరీక్షల్లో ఆల్కహాల్ ఆనవాళ్లు బయటపడ కూడదనే ఇలా చేశారు. ఈ వ్యవహారంలో డబ్బులు తీసుకొచ్చిన ప్యూన్ విచారణ సందర్భంగా ఒక దశలో ఆవేశంతో.. 'నన్ను ఇరికించారు కదా.. ఎవరినీ వదలను.. అందరినీ లాగుతా' అంటూ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

**డాక్టర్ శ్రీహరే మార్చేశారు..**

ఈ వ్యవహారంపై పుణె పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ "ప్రమాదం జరిగిన రోజు ఉదయం 11 గంటలకు సాసూన్ ఆస్పత్రిలో బాలుడి రక్త నమూనాలు సేకరించాం. కానీ, అక్కడ వాటిని చెత్తబుట్టలో పారేశారు. మరో వ్యక్తి రక్తం తీసి దానిని పరీక్షలకు పంపారు. హెచ్‌వోడీ తావ్‌రే సూచనల మేరకు చీఫ్ మెడికల్ ఆఫీసర్ శ్రీహరి హల్నోర్ ఈ పనిచేసినట్లు తేలింది" అని వివరించారు. ఇక ఆ పరీక్షల్లో ఆల్కహాలు ఆనవాళ్లు రాలేదు.


**పోలీసులకు ముందే అనుమానం..**

సాసూన్ ఆస్పత్రిలో తీసిన బ్లడ్ శాంపిల్స్‌లను మార్చేసే అవకాశం ఉందని దర్యాప్తు బృందాలు ముందే అనుమానించాయి. దీంతో నిందితుడైన బాలుడి నుంచి ఆదివారం ఉదయం మరో సారి రహస్యంగా రక్తనమూనాను సేకరించి అంద్‌లోని జిల్లా ఆస్పత్రిలోని ఫోరెన్సిక్ విభాగానికి పంపారు. మే 20వ తేదీన రెండు రక్తనమూనాల స్వాబ్స్‌ను రాష్ట్ర ఫోరెన్సిక్ ల్యాబ్‌లో డీఎన్‌ఏ పరీక్షలకు పంపారు. మే 21 బాలుడి తండ్రిని అరెస్టు చేసి అతడి రక్తనమూనాను డీఎన్‌ఏ పరీక్షకు పంపారు. ఈ మూడు పరీక్షల నివేదికలు మే 26న వచ్చాయి. సాసూన్ ఆస్పత్రిలో తీసిన రక్త స్వాబ్‌తో బాలుడి తండ్రి డీఎన్‌ఏ సరిపోలలేదు. పోలీసులు రహస్యంగా ఆంధ్ ఆస్పత్రికి పంపిన రెండో రక్తనమూనా స్వాబ్‌తో మ్యాచ్ అయింది. ఫలితంగ సాసూన్ ఆస్పత్రి వైద్యులు అడ్డంగా దొరికిపోయారు.

నిందితుడికి తొలుత నిర్వహించిన భౌతిక పరీక్షల అనంతరం వైద్యులపై అనుమానం వచ్చినట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. దీంతోపాటు రక్తనమూనాలు మార్చే ప్రమాదం ఉందని ఇంటెలిజెన్స్ సమాచారం అందిందన్నారు.

.డాక్టర్ల తీరుపై మహారాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ముగ్గురు సభ్యుల కమిటీని నియమించింది. ఆ బృందం సాసూన్ ఆస్పత్రికి వచ్చి విచారణ చేపట్టనుంది. అనంతరం నివేదికను ప్రభుత్వానికి సమర్పించనుంది.

## డైట్ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఎలక్ట్రానిక్స్ అండ్ ఐసిటి అకాడమీ, ఎన్ఐటి వరంగల్, దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ (డైట్) అనకాపల్లి, విశాఖపట్నం సహకారంతో, " ఆర్టిఫీషియల్ ఇంటెలిజన్స్ ద్వారా కంప్యూటర్ విజన్,మెడికల్ ఇమేజింగ్ మరియు బయోమెట్రిక్ సెక్యూరిటీ అప్లికేషన్స్ ఉపయోగాలపై ఫ్యాకల్టీ డవలప్మెంట్ ప్రోగ్రాం" పై ఆన్లైన్ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ను మే 27 నుండి జూన్ 3, వరకు నిర్వ హిస్తోంది. ఈ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ స్పాన్సర్ చేస్తుంది. విద్యావేత్తలు మరియు పరిశోధకులను ఆర్టిఫీషియల్ ఇంటెలిజన్స్‌లో పునాది జ్ఞానం మరియు ఆచరణాత్మక నైపుణ్యాలతో సన్నద్ధం చేయడం, ప్రత్యేకంగా కంప్యూటర్ విజన్,మెడికల్ ఇమేజింగ్ మరియు బయోమెట్రిక్ సెక్యూరిటీ అప్లికేషన్స్ లో దాని అనువర్తనాలపై దృష్టి పెట్టడం ఫ్యాకల్టీ డవలప్మెంట్ ప్రోగ్రాం లక్ష్యం. ఈ కార్యక్రమం లో, పాల్గొనేవారు ఆర్టిఫీషియల్ ఇంటెలిజన్స్ వైద్య రోగనిర్ధారణ, ఇమేజ్ ప్రాసెసింగ్ మరియు నిఘా వ్యవస్థలను ఎలా మెరుగుపరుస్తుందో నేర్చుకుంటారు. బయోమెట్రిక్ భద్రత రంగంలో, ఈ కార్యక్రమం ముఖ గుర్తింపు, ఐరిస్ గుర్తింపు, వేలిముద్ర విశ్లేషణ మరియు వాయిస్ గుర్తింపును ఉపయోగించి అధునాతన ప్రామాణీకరణ పద్ధతులను కవర్ చేస్తుంది. ఆధునిక విద్య మరియు పరిశోధనలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజన్స్ యొక్క పరివర్తన ప్రభావాన్ని నొక్కిచెప్పిన డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వైకుంఠరావు ప్రారంభో పన్యాసం ద్వారా ప్రారంభ వేడుక ప్రారంభించబడింది. డైట్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి డాక్టర్ పి. పూర్ణప్రియ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేస్తున్నారు. సాంకేతిక విద్యను ముందు కు తీసుకెళ్లడంలో ఇటువంటి కార్యక్రమాల ప్రాముఖ్యతను ప్రముఖంగా ప్రస్తావించిన డైట్ చైర్మన్ దాడి రత్నాకర్ కూడా ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. ఎన్ఐటి వరంగల్ సమన్వయకర్త డాక్టర్ ఎం. ఫరూఖ్ హష్మి ఈ కార్యక్రమం కోసం తన ఆలోచనలు పంచుకున్నారు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజన్స్ సాధనాలను విద్యాచట్రంలో ఏకీకృతం చేయడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఎన్ఐటీ వరంగల్ కు చెందిన కీలక విద్యావేత్తలతో పాటు ఐఐటీలు, ఎన్ఐటీలు, ఐఐఐటీల నిపుణులు కార్యక్రమం అంతటా ఉపన్యాసాలు ఇస్తున్నారు. పాల్గొనేవారిలో డైట్ మరియు దేశవ్యాప్తంగా ఇతర కళాశాలలు నుండి అధ్యాపక సభ్యులు, అలాగే ఆర్టిఫీషియల్ ఇంటెలిజన్స్ అనువర్తనాల్లో తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోడానికి ఆసక్తిగా ఉన్న పరిశోధనా పండితులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. దుర్గా శ్యామ్, అకాడెమిక్స్ డీన్ డాక్టర్ కె. పార్వతి మరియు అన్నివిభాగాల విభాగాధిపతులు కూడా పాల్గొన్నారు, ఆచరణాత్మక కార్యకలా పాలు , వాస్తవ ప్రపంచ ఉదాహరణల ద్వారా, ఈ ఎఫ్. డి. పి. హాజరైనవారికి వారి బోధన మరియు పరిశోధనలో ఏఐ అల్గారిథమ్లను సమర్థవంతంగా ఉపయోగించడానికి ఆచరణాత్మక నైపుణ్యాలను అందించడానికి రూపొందించబడింది. కార్యక్రమం ముగిసే సమయానికి, పాల్గొనేవారు తమ పనిలో ఆర్టిఫీషి యల్ ఇంటెలిజన్స్ సాధనాలను ఏకీకృతం చేయడానికి, వారి బోధనా సామర్థ్యాలను మరియు సమకాలీన భద్రతా సవాళ్లను పరిష్కరించే సామర్థ్యాన్ని పెంచడానికి సన్నద్ధమవుతారు.

## చిరంజీవికి గోల్డెన్ వీసా



ఇటీవలే పద్మవిభూషణ్ పురస్కారం అందుకున్న చిరంజీవి ఇప్పుడు మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) గోల్డెన్ వీసాను అందుకున్నారు. వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి యూఏఈ ప్రభుత్వం ఈ వీసాను అందిస్తుంది. తాజాగా దీన్ని అందుకున్న సినీ ప్రముఖుల లిస్ట్‌లో మెగాస్టార్ చేరారు. దీంతో అభిమానులు శుభాకాంక్షలు చెబుతున్నారు. పెట్టుబడిదారులు, వ్యవస్థాపకులు, శాస్త్రవేత్తలు, నటులు, అసాధారణ ప్రతిభ కలిగిన గ్రాడ్యుయేట్లకు 10 ఏళ్ల కాలపరిమితితో యూఏఈ ఈ ప్రత్యేక వీసాలను అందిస్తోంది. ఇంతకుముందు.. చిత్ర పరిశ్రమకు చెందిన రజనీకాంత్, షారుక్ ఖాన్, అల్లు అర్జున్, దుల్కర్ సల్మాన్, త్రిష, అమలాపాల్, మోహన్‌లాల్, మమ్ముట్టి, టొవినో థామస్ తదితరులకు ఈ వీసా లభించింది.

సినిమాల విషయాకొస్తే.. ప్రస్తుతం చిరంజీవి 'విశ్వంభర'లో నటిస్తున్నారు. వశిష్ఠ దర్శకత్వంలో సోషియో ఫాంటసీ చిత్రంగా ఇది రూపొందుతోంది. రూ.200 కోట్లతో నిర్మిస్తున్నారు. ఇందులోని యాక్షన్ సీక్వెన్స్‌లు సినిమాకే హైలైట్ కానున్నాయి. ఇందులో ఐదుగురు హీరోయిన్లు ఉన్నట్లు టాక్. ఇప్పటికే త్రిష, ఆషికా రంగనాథ్‌లను తీసుకున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. సురభి, ఇషా చావ్లా, మీనాక్షి చౌదరి పేర్లను త్వరలోనే ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 10న ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది.

## చెక్‌డ్యామ్‌లో ముగ్గురు యువకుల గల్లంతు



విజయనగరం జిల్లా జామి మండలం జాగరం వద్ద చెక్‌డ్యామ్‌లో ముగ్గురు యువకులు గల్లంతయ్యారు. గోస్తనీ నది చెక్‌డ్యామ్‌కు మంగళవారం ఉదయం ఈత కోసం ఆరుగురు యువకులు వచ్చారు. మొదట ఒకరు మునిగి పోవడంతో రక్షించడానికి ఒకరి తర్వాత మరొకరు నీటిలోకి దిగారు. ఇలా ముగ్గురు గల్లంతు కాగా.. మిగతావారు ఒడ్డుకు చేరుకుని స్థానిక అధికారులకు సమాచారం ఇచ్చారు.

పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది రంగంలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టారు. గల్లంతైన యువకులను విజయనగరం కంటోన్మెంట్‌కు చెందిన అశోక్(19), షాకిత్(16), రజిక్(14)గా గుర్తించారు. వీరిలో ఒకరి మృతదేహాన్ని వెలికితీశారు. మరో ఇద్దరి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ప్రమాదానికి చెక్ డ్యామ్ దిగువ భాగంలో అక్రమ ఇసుక తవ్వకాలే కారణమని స్థానికులు పేర్కొంటున్నారు.

## కారణజన్ముడు ఎన్టీఆర్ : రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నతమైన వ్యక్తి, కారణజన్ముడు నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ కొనియాడారు. సినీ రంగంలో రారాజుగా రాజకీయ రంగంలో ఎదురులేని మనిషిగా పేరుగాంచారన్నారు. పట్టణంలో జరిగిన పలు ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకల కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రత్నాకర్ మార్కెట్ యార్డులో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా రింగ్ రోడ్డు వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పార్క్ సెంటర్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి, గవరపాలెం వేగి వీధి ఎన్టీఆర్ విగ్రహానికి, ఎన్టీఆర్ స్టేడియం వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దొడ్డి రమణ, మొల్లి రమణబాబు, జెర్రిపోతుల ధర్మారావు, ఏం చిన్నారావు, దాడి రాము, పూడి నాగేశ్వరరావు, కర్రి అప్పాజీ, కోరిపల్లి ఆరుద్ర, వియ్యపు శ్రీనివాస్ యాదవ్, ఆళ్ళ ప్రవీణ్ కుమార్, కాండ్రేగుల రవికుమార్, ఆడారి రవికుమార్, దాడి శ్రీను,గాజుల రమణబాబు, మల్ల రామచంద్రరావు, సిదిరెడ్డి సూర్యనారాయణ, గోకివాడ లవకుశ, గొంతెన లోవ అప్పారావు, దాసరి బాబు, వేగి పాపారావు, కటారి దేవుడు, కొత్త గోపాలకృష్ణ, పలకాకాసులు, రేపాక ఇంద్ర కుమార్, బండి రాజాబాబు, పోలమరిశెట్టి విజయకుమార్, కొణతాల వాసు, దొడ్డి రాము తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి చిత్రకళ శిక్షణా శిబిరం



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం చిత్ర కళా నిలయం ఆధ్వర్యం లో వ్యవస్థాపకులు కార్యదర్శి బి. సూర్య నారాయణ నేతృత్వం లో నిర్వహించిన చిత్రకళ వేసవి శిక్షణ శిబిరం ముగిసింది. ఆర్క్ ఈడి ప్రసాద్ అధ్యక్షతన చోడవరం ప్రేమ సమాజం లో జరిగిన వేసవి చిత్రకళా శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమంలో శిక్షణ పొందిన వారందరికీ సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వేసవి శిక్షణా శిబిరంలో శిక్షణ పొందిన విద్యార్థులు వారి తల్లి తండ్రులు హాజరయ్యారు.

## గ్రంథాలయంలో కొనసాగుతున్న వేసవి విజ్ఞాన తరగతులు






**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** ప్రతి విద్యార్థి చదువుతో మంచి భవిష్యత్తు కోసమై బాషా నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలని రిటైర్డ్ ఉపాధ్యాయులు వై.అప్పారావు అన్నారు.వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా మంగళవారం నాడు స్థానిక యలమంచిలి శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి వి.ఆనంద్ ఆధ్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయులు విద్యార్థులకు చిత్ర లేఖనం,యోగా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ కె.దుర్గారావు,విద్యార్థులు పాల్గొన్నారు.

## సీబీఎన్ వైరస్ తో ఈసీ ఇన్ఫెక్ట్

ఏపీలో సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై తీవ్ర ఉత్కంఠ నెలకొన్న సంగతి తెలిసిందే. ప్రధానంగా భారీగా పోలింగ్ శాతం నమోదు కావడం, మహిళలు - వృద్ధులూ పెద్ద ఎత్తున పోలింగ్ లో పాల్గొనడంతో.. ఇది ఎవరికి అనుకూలానికి సంకేతం అనే విషయాలపై భిన్నాభిప్రాయాలు వెలువడుతున్నాయి.

ఈ నేపథ్యంలో గెలుపుపై ఎవరి ధీమాలో వారున్నారు. గెలుపు మాదంటే మాదని జూన్ నాలుగో తేదీ తర్వాత సంబరాలకు ప్లాన్స్ చేస్తున్నారు. మరోపక్క జూన్ 9న విశాఖలో వైఎస్ జగన్ సీఎంగా ప్రమాణస్వీకారం అని వైసీపీ నేతలు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించారు.

ఇందులో భాగంగా... ఉద్యోగులంతా తమ వెనుకే ఉన్నారని పోస్టల్ బ్యాలెట్ కు లేనిపోని నిబంధనలు అంటగడుతున్నారని మండిపడిన సజ్జల... పోస్టల్ బ్యాలెట్ పై సీఈఓ నిబంధనలకు విరుద్ధంగా ఆదేశాలు ఇచ్చారని అన్నారు. ప్రధానంగా బీజేపీతో చంద్రబాబు పొత్తు తర్వాత కూటమికి అనుకూలంగా ఈసీ వ్యవహరిస్తుందని సజ్జల ఆరోపించారు.

ఇదే సమయంలో ప్రధానంగా... మాచర్ల ఘటనల విషయంలో నిష్పక్షపాతంగా విచారణ జరగడం లేదని.. ఈవీఎం ధ్వంసం వీడియో ఎలా బయటకు వచ్చిందో చెప్పడం లేదని ఫైర్ అయిన ఆయన... మిగిలిన చోట్ల ఈవీఎంలను ధ్వంసం చేసిన వీడియోలు ఎందుకు బయట పెట్టలేదని ప్రశ్నించారు.

ఇదే క్రమంలో... తమకు అన్యాయం జరిగింది కాబట్టి రీ పోలింగ్ అడిగామని చెప్పిన ఆయన.. టీడీపీ ఎందుకు రీ పోలింగ్ అడగలేదని ప్రశ్నించారు. ఇదే సమయంలో... తమ కార్యకర్తలపై జరిగిన దాడులపై ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీబీఎన్ అనే వైరస్ తో ఈసీ ఇన్ఫెక్ట్ అయిందని సెటైర్లు పేల్చారు.

# ఇజ్రాయెల్ కర్కశం.. భూమ్మీద నరకం..



దాదాపు 8 నెలలవుతోంది.. ఇజ్రాయెల్-గాజా యుద్ధం మొదలై.. అక్టోబరు 7న ఇజ్రాయెల్ పై హమాస్ ఉగ్ర మూక చేసిన అనూహ్య దాడికి ఇజ్రాయెల్ ప్రతీకార చర్యతో సామాన్య ప్రజానీకం శిక్ష అనుభవిస్తున్నారు. అయితే, తొలినాళ్లలో ఇజ్రాయెల్ తమ దాడులను హమాస్ కేంద్రంగా జరిపింది. ఇప్పుడు మాత్రం పరిస్థితి అదుపుతప్పినట్లు కనిపిస్తోంది. వందమంది పైగా బందీల విడుదల లక్ష్యంతో గాజాపైనే మొదట ఫోకస్ చేసిన ఇజ్రాయెల్ ఇప్పుడు రఫా పైనా విరుచుకుపడుతోంద. ఆ దాడిని తక్షణం నిలిపివేయాలని అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీజే) ఆదేశాలిచ్చినా, అమెరికా సహా ప్రపంచమంతా మొత్తుకుంటున్నా ఏమీ పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి రఫాపై భీకర వైమానిక దాడికి దిగింది.

**ఇది అత్యంత పాశవిక దాడి..**

తాజా దాడిలో 45 మంది చనిపోగా.. 60 మందిపైగా గాయపడ్డారు. ఏడు నెలలుగా సాగుతున్న యుద్ధంలో ఇదే అత్యంత దారుణ దాడి అని చెబుతున్నారు. తాజాగా ప్రాణాలు కోల్పోయిన వారిలోనూ సగం మంది మహిళలు, పిల్లలు ఉండడం గమనార్హం. కాగా, ఆదివారం రాత్రి ఇజ్రాయెల్ బాంబింగ్ అనంతరం గుడారాలు దహనం అవుతున్న దృశ్యాలు, కాలిపోతున్న మృతదేహాలు, అవయవాలను కోల్పోయిన చిన్నారుల వీడియోలు బయటకు వచ్చాయి. ఇవి చూసినవారికి కళ్లవెంట నీరు వచ్చేలా ఉంది.

**సురక్షిత ప్రాంతం అని చెప్పి..**

యుద్ధంలోనూ ఒక నీతి ఉంటుంది. లొంగిపోయిన శత్రువును వదిలేయాలని, అశక్తులను చంపకూడదని.. చెబుతుంటారు. కానీ ఇజ్రాయెల్ ఇదేమీ పట్టించుకోవడం లేదు. ఆదివారం దాడి చేసిన తల్ అల్ సుల్తాన్ ను సురక్షిత ప్రాంతంగా ఇజ్రాయెలే గతంలో ప్రకటించింది. దీంతో ఉత్తర, మధ్య గాజా నుంచి కట్టుబట్టలతో వచ్చిన పాలస్తీనియన్లు తల్ అల్ సుల్తాన్ లో గుడారాలు వేసుకున్నారు. అలాంటిచోటిపైనే ఇజ్రాయెల్ దాడి చేసిందంటే ఇందులో ఏదో ఉందనే అనుమానం వ్యక్తం అవుతోంది.

**మిత్ర దేశాలూ నిరసించాయి..**

ఇజ్రాయెల్ తాజా దాడిని దానికి అన్ని విషయాల్లో మద్దతుగా ఉండే అమెరికా సహా ఫ్రాన్స్, స్పెయిన్, ఇటలీ, ఐర్లాండ్, నార్వే ఖండించాయి. ముస్లిం దేశాలైన ఈజిప్ట్, ఖతర్, తుర్కీయే అయితే మండిపడ్డాయి. 'ఈ దారుణాన్ని ఆపండి. అంతర్జాతీయ చట్టాలను గౌరవించండి. తక్షణం కాల్పుల విరమణ పాటించండి'' అంటూ ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మెక్రాన్ ట్వీట్ చేశాడు.

''భూమి మీద నరకం గాజా. ఈ దాడి ఇందుకు మరో సాక్ష్యం'' అని పాలస్తీనా శరణార్థులకు సంబంధించిన ఐక్యరాజ్య సమితి సంస్థ యూఎన్ఆర్ డబ్ల్యూఏ తెలిపింది. కాగా, రఫాపై దాడిని తప్పిదమేనని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఒప్పుకొన్నారు. పౌరులకు హాని చేయ కూడదని అన్నిప్రయత్నాలు చేసినా.. విషాద ఘటన జరిగిందని చెప్పుకొచ్చారు. అయితే, అంతర్జాతీయ ఒత్తిడికి మాత్రం లొంగే ప్రసక్తే లేదన్నారు. హమాస్ కమాండర్లు ఉన్నారని తమకు తెలిసిందని.. అందుకే తల్ సుల్తాన్ పై దాడి చేశామని ఇజ్రాయెల్ సైన్యం పేర్కొంది.

**యుద్ధం ఈజిప్టుకూ పాకుంతుందా?**

గాజా-ఈజిప్టు సరిహద్దు రఫా క్రాసింగ్ వద్ద ఈజిప్టు, ఇజ్రాయెల్ సైన్యం మధ్య కాల్పులు జరిగాయి. దీంతో ఇద్దరు ఈజిప్టు సైనికులు చనిపోయారు. ఈ నేపథ్యంలో ఉద్రిక్తతలు మరింత పెరుగుతాయా? అనే సందేహం కలుగుతోంది. పాలస్తీనా వారికి మద్దతుగా హిందూ మహాసముద్రం, ఎర్ర సముద్రంలో ఐదు నౌకలపై తాము దాడి చేశామని హూతీ మిలిటెంట్లు ప్రకటించారు.

## పరమేశ్వర్ ఫంక్వాల్ ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించారు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పరమేశ్వర్ ఫంక్వాల్, IRMS, ఈస్ట్ కోస్ట్ రైల్వేలో జనరల్ మేనేజర్ పదవిని చేపట్టారు. అతను IIT కాన్పూర్ పూర్వ విద్యార్థి మరియు ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ ఇంజనీర్స్ యొక్క 1988 బ్యాచ్ అధికారి. దశాబ్దాల విశేషమైన కెరీర్‌తో, అతను DRM/ రాజ్‌కోట్, ADRM /అహ్మదాబాద్, ఛైర్మన్/ RRB మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్/RDSO వంటి అనేక ముఖ్యమైన పోర్ట్‌ఫోలియోలను కలిగి ఉన్నారు. ఈస్ట్ కోస్ట్ రైల్వేలో నియామకానికి ముందు, అతను ముంబైలోని పశ్చిమ రైల్వేలో ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్‌గా పనిచేశాడు.

అతను RDSOలో తన పదవీకాలంలో వేగాన్ని పెంచడానికి ట్రాక్ మరియు వంతెనల రంగాలలో వినూత్న సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషించాడు. రైల్వే ఇంజనీరింగ్‌తో పాటు, అతను మానవ వనరుల విధులు, పరిశోధన & డిజైన్‌లు మరియు సాధారణ పరిపాలనలో అపారమైన అనుభవం కలిగి ఉన్నాడు. అతను అంతర్జాతీయ జర్నల్స్‌లో ట్రాక్, బ్రిడ్జ్ మరియు ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్‌పై అనేక పరిశోధన పత్రాలను ప్రచురించాడు. అతను బీజింగ్ (చైనా), కాల్గరీ (కెనడా) మరియు న్యూఢిల్లీలో జరిగిన ఇంటర్నేషనల్ హెవీ హాల్ అసోసియేషన్ సమావేశాలలో పత్రాలను సమర్పించాడు. అతను స్వీడన్, డెన్మార్క్, ఫ్రాన్స్, జర్మనీ, చైనా, కెనడా, మలేషియా, సింగపూర్ మరియు ఇటలీలను వివిధ శిక్షణ మరియు అధ్యయన పనుల కోసం సందర్శించాడు. శ్రీ ఫంక్వాల్‌కు సాహిత్యం పట్ల అమితమైన ఆసక్తి ఉంది మరియు అతని కొన్ని కవితలు సమకాలీన హిందీ సాహిత్య పత్రికలలో ప్రచురించబడ్డాయి.

# 8 గంటలకు లెక్కింపు ప్రారంభం - జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంది




**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఎన్నికల లెక్కింపు జూన్ 4వ తేదీన ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి, అరకు పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నిశాంత్ కుమార్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ను ఇవిఎం లెక్కింపుకు అర గంట ముందు అనగా ఉదయం 7.30 గంటలకు ప్రారంభం అవుతుందని ఆయన స్పష్టం చేశారు. లెక్కింపుపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ వివరించారు. ఉద్యాన కళాశాలలో జిల్లాలోని నాలుగు శాసన సభ నియోజక వర్గాల ఇవిఎం ఓట్ల లెక్కింపుతో సహా అరకు పార్లమెంటు నియోజక వర్గానికి చెందిన మొత్తం పోస్టల్ బ్యాలెట్లు, నాలుగు శాసన సభ నియోజక వర్గాల పరిధిలోని పార్లమెంటు ఇవిఎం ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. ఇవిఎం ఓట్ల లెక్కింపుకు 8 కౌంటింగ్ హాల్స్, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపుకు ఒక కౌంటింగ్ హాల్ వెరసి 9 కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఇవిఎం ఓట్ల లెక్కింపుకు ఎన్నికల కమిషన్ నిబంధనలు మేరకు 14 టేబుల్ లు, పార్లమెంటు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు 20 టేబుల్ లు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. పార్లమెంటు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు ప్రతి టేబుల్ వద్ద ఒక జిల్లా స్థాయి అధికారిని సహాయ రిటర్నింగ్ అధికారి గా, ఒక గెజిటెడ్ అధికారి, ఇతర సిబ్బంది ఉంటారని ఆయన తెలిపారు. నియమిస్తున్నామని ఆయన తెలిపారు. శాసన సభ నియోజక వర్గం లెక్కింపు కేంద్రంలో రిటర్నింగ్ అధికారి వేదిక వద్ద రెండు టేబుల్ లు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు వద్ద అభ్యర్థి గాని, ప్రధాన ఏజెంట్ గాని ఉండవచ్చని ఆయన పేర్కొన్నారు. ఇవిఎం ఓట్ల లెక్కింపు టేబుల్ వద్ద ఒక్కొక్క ఏజెంట్ ఉండవచ్చని చెప్పారు. ప్రతి టేబుల్ వద్ద ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని, రిటర్నింగ్ అధికారి వేదిక వద్ద జరిగే పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు వద్ద ఇద్దరు మైక్రో అబ్జర్వర్ ఉంటారని ఆయన వివరించారు. మొత్తం రెండు వందల మంది మైక్రో అబ్జర్వర్ లను నియమించడం జరిగిందని అన్నారు. ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్వైజర్ ఇతర సిబ్బంది ఉంటారని ఆయన తెలిపారు. స్ట్రాంగ్ రూం లను తెరుచుటకు గాను అందరు ఏజెంట్లు ఉదయం 6.30 గంటల నాటికి లెక్కింపు కేంద్రం వద్దకు హాజరు కావాలని ఆయన సూచించారు. ఇవిఎం ఓట్ల లెక్కింపు కేంద్రంకు, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కేంద్రాలకు వెళ్ళుటకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరుగుతుందని ఆయన అన్నారు. ప్రథమ చికిత్స శిబిరాన్ని కౌంటింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. కౌంటింగ్ హాల్స్ ను ఉద్యాన కళాశాలలో ఎ, బి, సి బ్లాకుల్లో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన చెప్పారు.

**ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు:**

కౌంటింగ్ కేంద్రాలలోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్లు, కెమెరాలు, ఎలక్ట్రానిక్ వాచ్ లు తదితర ఏ ఎలక్ట్రానిక్ పరికారంను అనుమతించడం జరగదని ఆయన చెప్పారు. ఏజెంట్లు పెన్ను, పెన్సిల్, 17 సి ఫారం, తెల్ల కాగితం మాత్రమే తేవాలని ఆయన స్పష్టం చేశారు.

**ఇద్దరు సాధారణ ఎన్నికల పరిశీలకులు:**

లెక్కింపు సమయంలో ఎన్నికల కమిషన్ నియమించిన ఇద్దరు సీనియర్ ఐఎఎస్ అధికారులు సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు పరిశీలకులుగా హాజరు కానున్నారని ఆయన చెప్పారు.

**జిల్లాలో 144 సెక్షన్ :**

జిల్లా వ్యాప్తంగా 144వ సెక్షన్ అమలులో ఉందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. కౌంటింగ్ అనంతరం పరిస్థితుల రీత్యా కొనసాగింపుపై చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. లెక్కింపు కేంద్రం వద్ద గట్టి బందోబస్తు, నిఘా ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. 158 సీసీ కెమెరాలు, రెండు డ్రోన్లు నిరంతర నిఘాలో ఉంటాయని ఆయన వివరించారు. ఇతరులు డ్రోన్లు, ఎగిరే పరికరాలు ఆ ప్రాంతంలో ఎగరవేయకుండా నో ఫ్లై జోన్ గా ప్రకటించామని ఆయన చెప్పారు. పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ వాహనాల పార్కింగ్ కేంద్రం బయట ఏర్పాటు చేయడం జరిగిందని, నిర్దేశిత ప్రదేశంలో వాహనాలను నిలుపుదల చేయాలని స్పష్టం చేశారు. లెక్కింపు కేంద్రం లోనికి ప్రవేశించేవారికి విధిగా పాస్ ఉండాలని ఆయన చెప్పారు. 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఎక్కడ ఎక్కువ మంది గుమిగూడరాదని ఆయన అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు ప్రశాంతంగా ఎన్నికలు పూర్తి అయ్యాయని, లెక్కింపు, లెక్కింపు అనంతరం కూడా జిల్లాలో ప్రశాంత వాతావరణానికి సహకరించాలని ఆయన కోరారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మరియు అరకు పార్లమెంటరీ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి ఎస్ ఎస్ శోభిక, జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, ఎస్డిసి ఆర్ వి సూర్యనారాయణ, వివిధ పార్టీల ప్రతినిధులు ద్వారపురెడ్డి జగదీష్, నిమ్మక జయ రాజు, పాలక రంజిత్, జి వెంకట నాయుడు, కెవి జి ఎం ప్రదీప్, తమరఖండి వెంకట రమణ, రెడ్డి వేణు, పైలా శ్రీనివాస రావు, ముట్టడ రాజబాబు, పి అప్పల నరస, బి చంటి బాబు తదితరులు పాల్గొన్నారు.

## కాంబోడియాలో తెలుగు యువకుడి నరకయాతన..!

ఓ ఏజెన్సీ చేసిన మోసం కారణంగా కాంబోడియాలో ఓ తెలుగు యువకుడు నరకయాతన అనుభవిస్తున్నాడు. అక్కడి వారు చిత్రహింసలకు గురి చేస్తున్నారంటూ సదరు యువకుడు కుటుంబ సభ్యులకు ఇటీవల ఓ వీడియో సందేశం పంపించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దాంతో ఆ వీడియో చూసిన కుటుంబీకులు తమ బిడ్డను కాపాడాలంటూ వేడుకుంటున్నారు.

పూర్తి వివరాల్లోకి వెళితే.. తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లికి చెందిన ప్రకాశ్ అనే యువకుడు బీటెక్ పూర్తి చేసి, హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేసేవాడు. ఈ క్రమంలో అతనికి ఓ ఏజెన్సీ ద్వారా ఆస్ట్రేలియాలో ఉద్యోగాలు ఉన్నట్లు తెలిసింది. ఇదే విషయం ఒకరోజు ఇంట్లోవారికి ఫోన్ ద్వారా చెప్పాడు. ఆ ఏజెన్సీ ద్వారా తాను ఆస్ట్రేలియా వెళ్తున్నట్లు ప్రకాశ్ ఇంట్లో తెలిపాడు.

కానీ, సదరు ఏజెన్సీ అతడిని ఆస్ట్రేలియాకు కాకుండా కాంబోడియా తీసుకెళ్లింది. ఇక అక్కడి వారు తరచూ తనపై దాడి చేస్తున్నారని, చిత్రహింసలకు గురి చేస్తున్నారంటూ ప్రకాశ్ తాజాగా తన కుటుంబ సభ్యులకు వీడియో పంపించాడు. ఎలాగైనా తనను అక్కడి నుంచి స్వదేశానికి తీసుకెళ్లాలని కోరాడు. ఈ వీడియో చూసిన కుటుంబ సభ్యులు తమ బిడ్డను కాపాడాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మొర పెట్టుకుంటున్నారు.

# పాలకుడంటే సేవకుడని ఎన్టీఆర్ చాటిచెప్పారు: చంద్రబాబు

అమరావతి: దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా తెదేపా అధినేత చంద్రబాబు నివాళు లర్పించారు. తెలుగు వెలుగు, తెలుగుజాతికి స్ఫూర్తి, కీర్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. అన్నగారి సేవలను స్మరించుకుందామని శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

''క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి, ప్రజలకు మంచి చేయాలనే తపనే ఒక సామాన్య రైతు బిడ్డ అయిన తారక రాముడిని మహా నాయకునిగా తీర్చిదిద్దాయి. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అని త్రికరణ శుద్ధిగా నమ్మిన ఎన్టీఆర్.. తెలుగుదేశం పార్టీ స్థాపనతో దేశంలోనే మొదటిసారిగా సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టారు. పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వడమే అధికారానికి అర్థం అని చెప్పి, ఆచరించి చూపారు. సంక్షేమంతో పాటే అభివృద్ధి, పాలనా సంస్కరణలకూ బాటలు వేశారు. ప్రజల వద్దకు పాలనతో పాలకుడు అంటే ప్రజలకు సేవకుడు అని ఎన్టీఆర్ చాటి చెప్పారు. ప్రజల అభ్యున్నతే ఏకైక లక్ష్యంగా పనిచేసి అన్ని వర్గాలకు ఆత్మబంధువు అయ్యారు. పేదరికం లేని రాష్ట్రం కోసం, తెలుగు జాతి వైభవం కోసం ఎన్టీఆర్ తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన జయంతి సందర్భంగా ప్రతి అడుగూ ప్రజల కోసం అనే సంకల్పం తీసుకుందాం'' అని చంద్రబాబు పేర్కొన్నారు.

తాత ఎన్టీఆర్ తనకు నిత్యస్ఫూర్తి అని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. తెలుగుజాతి కీర్తి కిరీటం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆ మహా నాయకుడిని స్మరిస్తూ ఘన నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి విశేష కృషి చేసిన మహానాయకుడు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనే తెలుగుదేశం పార్టీ అజెండా అని లోకేశ్ పేర్కొన్నారు.

# ప్రశాంతంగా కౌంటింగ్ పూర్తి చేసేందుకు సహకరించాలి



విజయనగరం: ఓట్ల లెక్కింపు ప్రక్రియను జిల్లాలో సజావుగా, ప్రశాంతంగా పూర్తి చేసేందుకు ప్రతీఒక్కరూ సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా ఎస్‌పి దీపిక కోరారు. విజయనగరం పార్లమెంటు స్థానంలో పోటీ చేసిన అభ్యర్థులకు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఓట్ల లెక్కింపు ప్రక్రియపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. పోస్టల్ బ్యాలెట్, ఇవిఎం ఓట్ల లెక్కింపు, కౌంటింగ్ టేబుళ్ల ఏర్పాటు, సిబ్బంది నియామకం, ఏజెంట్లు, అభ్యర్థులు పాటించాల్సిన నిబంధనలు, చట్టపరమైన అంశాలను పవర్ పాయింట్ ద్వారా కలెక్టర్ వివరించారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. ఏజెంట్ల కరదీపికలను పంపిణీ చేశారు.

జిల్లాలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగిందని, అదేవిధంగా కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఇవిఎంలలోని ఓట్లు, పోస్టల్ బ్యాలెట్ లెక్కించడానికి వేర్వేరుగా లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇవిఎం ఓట్ల లెక్కింపు కోసం ప్రతీ కేంద్రంలో 14 టేబుళ్ల చొప్పున, పోస్టల్ బ్యాలెట్ కోసం 4 టేబుళ్ల చొప్పున, ఇటిపిబిఎంఎస్ ఓట్ల లెక్కింపు కోసం అదనంగా మరో టేబుల్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే విజయనగరం పార్లమెంటు కు పోలైన పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కోసం లెండి కళాశాలలో 20 టేబుళ్లతో మరో లెక్కింపు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. నిబంధనల ప్రకారం ప్రతీ టేబుల్ దగ్గరా ఒక కౌంటింగ్ ఏజెంట్‌ను నియమించుకొనే అవకాశం అభ్యర్థులకు ఉందని చెప్పారు. వీరు కాకుండా ఆర్‌ఓ దగ్గర అభ్యర్థి లేదా జనరల్ ఏజెంట్ కూర్చొనే అవకాశం ఉందన్నారు. కౌంటింగ్‌కు మూడు రోజుల ముందుగానే ఫారమ్ 18 ద్వారా ఏజెంట్ల నియామకానికి దరఖాస్తు చేయాలని సూచించారు. నియోజకవర్గాల వారీగా ఏజెంట్ల వివరాలను అందజేస్తే, వారికి వెంటనే గుర్తింపు కార్డును జారీ చేస్తామని చెప్పారు. మొదట పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు మొదలవుతుందని, అరగంట తరువాత ఇవిఎంల లెక్కింపు ప్రారంభమవుతుందని చెప్పారు.

కౌంటింగ్ కేంద్రాలవద్ద ఏజెంట్లుకు, సిబ్బందికి వేర్వేరుగా పార్కింగ్‌లు, బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మూడు దశల్లో తనిఖీ నిర్వహిస్తారని, కౌంటింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరని స్పష్టం చేశారు. పబ్లిక్ కమ్యూనికేషన్ రూమ్‌లను ఏర్పాటు చేస్తామని, అక్కడ సెల్‌ఫోన్లు డిపాజిట్ చేసి, అవసరమైనప్పుడు అక్కడే మాట్లాడుకోవాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి త్రాగునీరు కూడా అనుమతించబోమని స్పష్టం చేశారు. ఏజెంట్లు కౌంటింగ్ కేంద్రాలవద్ద ఉదయం 7 గంటలకల్లా సిద్ధంగా ఉండాలని సూచించారు. ఏజెంట్లు తమకు కేటాయించిన టేబుల్ వద్ద మాత్రమే కూర్చోవాలని, ఇతర టేబుళ్ల దగ్గరకు, ఇతర నియోజక వర్గాలకు వెళ్లే అవకాశం లేదని స్పష్టం చేశారు. ప్రతీఒక్కరూ తమ గుర్తింపు కార్డును విధిగా ధరించాలని చెప్పారు. ఏదైనా అభ్యంతరం ఉంటే రాతపూర్వకంగా సంబంధిత ఆర్‌ఓకు లేదా ఎఆర్‌ఓకు అందజేయాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఏజెంట్లు ప్రవర్తిస్తే, వారిపై చర్య తీసుకొనే అవకాశం ఆర్‌ఓలకు ఉందని తెలిపారు. ఏజెంట్లు డబ్బు చెల్లించి అల్పాహారం, భోజనం పొందవచ్చునని సూచించారు. శాంతియుత జిల్లాగా మనకు గుర్తింపు ఉందని, లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా పూర్తి చేసుకొని ఆ పేరును నిలబెట్టుకోవడానికి ప్రతీఒక్కరూ తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

ఎస్‌పి దీపిక మాట్లాడుతూ, కౌంటింగ్ కేంద్రాలు, వాటి చుట్టుప్రక్కల ప్రాంతాల్లో కూడా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. లెక్కింపు కేంద్రాల్లోకి అభ్యర్థులు, ఏజెంట్లకు మాత్రమే ప్రవేశం ఉంటుందని, అందువల్ల ఇతరులు ఆ ప్రాంతాలకు రాకుండా చూడాలని కోరారు. ఏజెంట్ల గుర్తింపు కార్డులను, తమ వద్దనున్న జాబితాలో తనిఖీ చేసిన తరువాతే లోపలికి పంపిస్తామని స్పష్టం చేశారు. మూడంచెల భద్రతా వ్యవస్థ ఉంటుందని, ప్రతీచోటా తనిఖీ జరుగుతుందని తెలిపారు. వాహనాలను లోపలికి అనుమతించబోమని తెలిపారు. ఏ నియోజకవర్గంలో, ఏ టేబుల్ దగ్గర నియమితులవుతారో అక్కడే తమ విధులను నిర్వహించాల్సి ఉంటుందని, వేరే గదిలోకి పంపించడం జరగదని తెలిపారు. జూన్ 6వ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందని, అందువల్ల ఫలితాల తరువాత ఊరేగింపులు, ప్రదర్శనలు చేయాలంటే తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు. ఊరేగింపుల్లో బాణాసంచా కాల్చవద్దని ఎస్‌పి సూచించారు.

ఈ అవగాహనా కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్‌ఓ ఎస్‌డి అనిత, ఇతర అధికారులు, పోటీ చేసిన అభ్యర్థులు, పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అత్యంత పారదర్శకంగా ఓట్లు లెక్కింపు ప్రక్రియ



పాడేరు, (విశాఖ సమాచారమ్): అత్యంత పాదర్శకంగా ఓట్లు లెక్కింపు ప్రక్రియ నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. మంగళవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో పాడేరు, అరకువ్యాలీ, రంప చోడవరం అసెంబ్లీ నియోజక వర్గాల కౌంటింగ్ అధికారులకు నిర్వహించిన ఒక రోజు శిక్షణా శిబిరంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక డిగ్రీ కళాశాలలో అరకు వ్యాలీ, పాడేరు అసెంబ్లీ నియోజక వర్గాలకు, పార్లమెంటు నియోజక వర్గానికి ప్రత్యేకంగా కౌంటింగ్ హాల్సు ఏర్పాటు చేసామని అన్నారు. జూన్ 4 వతేదీన జరగనున్న ఓట్లు లెక్కింపు ప్రక్రియలో పాల్గొనే అధికారులు, సిబ్బంది ప్రతీ అంశంపైనా సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఓట్లు లెక్కింపులో పాటించ వలసిన జాగ్రత్తలు, క్రమ శిక్షణ విధి విధానాలపై దిశా నిర్దేశం చేసారు. ఓట్లు లెక్కింపుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. జిల్లాలో ఈనెల 13 వతేదీన జరిగిన పోలింగ్ ప్రక్రియను విజయ వంతంగా నిర్వహించారని అధికారులకు ముందుగా అభినందనలు తెలియ జేసారు. అదే నిబద్ధతను, చొరవ కౌంటింగ్ లో చూపించి ఎటువంటి తప్పిదాలు లేకుండా పక్కాగా కౌంటింగ్ ను పూర్తి చేయాలని స్పష్టం చేసారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. రంప చోడవరం నియోజక వర్గంలో 4400 పోస్టల్ బ్యాలెట్లు, అరకు వ్యాలీ నియోజక వర్గంలో 3600, పాడేరు లో 2600 పోస్టల్ బ్యాలెట్లు పోలయ్యాయన్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రారంభించాలని స్పష్టం చేసారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపులో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. కౌంటింగ్ సిబ్బంది మొబైల్ ఫోన్లను వెంట తీసుకుని రాకూడదన్నారు. ఫలితాలు వెల్లడిలో అనుసరించాల్సిన విధానంపై అవగాహన కల్పించారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు మూడు టేబుళ్లు, ఇవియంలు లెక్కింపుకు 14 టేబుళ్లు ఏర్పాటు చేసామని, నిర్దిష్టమైన సమయానికి కౌంటింగ్ అధికారులు విధులకు హాజరు కావాలని సూచించారు. కౌంటింగ్ ఏజెంట్లతో ఎటువంటి సంభాషణ చేయకూడదని అన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకోక తప్పదన్నారు.

**పటిష్ట భద్రత మధ్య ఓట్లు లెక్కింపు**

అదనపు ఎస్పీ ధీరజ్ మాట్లాడుతూ జూన్ 4వ తేదీన జరగనున్న ఓట్లు లెక్కింపు ప్రక్రియ పటిష్ట భద్రత మధ్య జరుతుందన్నారు. స్థానిక డిగ్రీ కశాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ భవనాల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేసామని చెప్పారు. కౌంటింగ్ అధికారులకు, సబ్బందికి జారీ చేసిన గుర్తింపు కార్డులను తప్పని సరగా వెంట తసుకుని రావాలని సూచించారు. గుర్తింపు కార్డులు మర్చిపోయిన, పోగొట్టుకున్నా ప్రవేశం ఉండదన్నారు.

**ప్రవేశ మార్గాలు**

అరకు అసెంబ్లీ నియోజక వర్గం, పార్లమెంటు నియోజక వర్గాలకు చెందిన అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బందిని స్థానిక ఎంపిడి ఓ కార్యాలయం జంక్షన్ నుండి వచ్చే మార్గం లో డిగ్రీ కళాశాలకు ప్రవేశం కల్పిస్తామన్నారు. టిటిడి కళ్యాణ మండపం వద్ద పార్కింగ్ స్థలాన్ని కేటాయించామని వాహనాలను అక్కడ నిలుపుదల చేసి రావాలన్నారు. పాడేరు అసెంబ్లీ నియోజక వర్గం,అరకు పార్లమెంటు నియోజకవర్గానికి చెందిన అభ్యర్థులు, ఏజెంట్లను, కౌంటింగ్ సిబ్బందిని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేసామని చెప్పారు. అక్కడ నుండి డిగ్రీ కళాశాలకు చేరుకోవాలని చెప్పారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అధికారులు కౌంటింగ్ ఏజెంట్లతో వివాదాలకు తావులేకుండా వ్యవహరించాలని స్పష్టం చేసారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి. పద్మావతి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వి.వి. ఎస్. శర్మ, పి. అంబేద్కర్, జిల్లాలోని మూడు నియోజక వర్గాల కౌంటింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరవాడలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడలో మంగళవారం స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, మాజీ జెడ్పిటిసి పైల జగన్నాథరావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు వియ్యపు చిన్న, పైలా రామచంద్రరావు, గ్రామ టిడిపి అధ్యక్షుడు పైల సన్యాసినాయుడు, పైల చిన్న అక్కు నాయుడు, పైలా బుజ్జీ తదితరులు పాల్గొన్నారు.

# కాంబోడియాలో చిక్కుకున్న యువతను రాష్ట్రానికి తీసుకురావాలి: చంద్రబాబు

అమరావతి: రాష్ట్రంలో జరుగుతున్న మానవ అక్రమ రవాణాపై ప్రభుత్వం దృష్టి సారించాలని తెలుగుదేశం అధినేత చంద్రబాబు డిమాండ్ చేశారు. కాంబోడియాలో చిక్కుకున్న తెలుగు యువకులను రాష్ట్రానికి తీసుకొచ్చే ఏర్పాట్లు చేయాలని కోరుతూ రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాశారు. రాష్ట్రానికి చెందిన వందలాది మంది యువకులు కాంబోడియాలో చిక్కుకుని ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి అవకాశాలు కల్పిస్తామని నకిలీ ఏజెన్సీలు యువతను మోసం చేశాయని ధ్వజమెత్తారు. ఈ వ్యవహారం ఎన్ఐఏ విచారణలో బయటపడిందని పేర్కొన్నారు. బాధిత యువతను రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి వీలైనంత త్వరగా బాధితులను తిరిగి రాష్ట్రానికి తీసుకొచ్చేలా ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.


శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారి శుభాశీస్సులతో

చాణుక్య చైతన్య వేదిక, విశాఖపట్టణం మరియు రాష్ట్రీయ విప్ర వారధి సంయుక్త ఆధ్వర్యంలో

ఆహ్వానం

చాణుక్య యూత్ ప్రోగ్రాం

2 రోజుల కెరియర్ గైడెన్స్ ఉచిత వర్క్ షాప్

కార్యక్రమం తేది : 1-6-2024 (శనివారం) & 2-6-2024 (ఆది వారం)
సమయం : ఉదయం : 8-00 గం॥ల నుండి సాయంత్రం 5-00 గంటల వరకు.
స్థలం : శంకర మఠం, ద్వారకానగర్, విశాఖపట్టణం

కార్యక్రమ వివరములు

తేది : 1-6-2024 (శనివారం)

ఉదయం గం॥ 8-00 నుండి గం॥10-00 వరకు - రిజిస్ట్రేషన్ మరియు కాఫీ, ఫలహారం
గం॥10-00 నుండి గం॥10-30 వరకు - జ్యోతి ప్రజ్వలన, ప్రార్థన అధ్యక్షుని స్వాగత పలుకులు
గం॥10-30 నుండి గం॥1-00 వరకు - వక్తల ప్రసంగాలు
1) శ్రీ శ్రీరంగం శ్రీధర్ డైరెక్టర్, ప్రోటూన్ క్లాసెస్
2) డా॥ శ్రీనివాస శర్మ పేరి సైకాలజిస్ట్
3) శ్రీ ఉపద్రష్ట వెంకట రమణ మూర్తి డైరెక్టర్, PACE కోచింగ్ సెంటర్
మధ్యాహ్నం గం॥ 1-00 నుండి 2-30 వరకు - భోజన విరామం
గం॥ 2-30 నుండి 4-30 వరకు - విద్యార్థుల కార్యక్రమములు
గం॥ 4-30 నుండి 5-00 వరకు - మార్కెటింగ్ వృత్తిలో అవకాశాలు ప్రసంగం
శ్రీ ఎ. భాస్కర రావు మార్కెటింగ్ వృత్తి నిపుణులు

తేది : 2-6-2024 (ఆదివారం)

ఉదయం గం॥ 8-00 నుండి గం॥9-00 వరకు - కాఫీ, ఫలహారం
గం॥ 9-00 నుండి గం॥10-00 వరకు - విద్యార్థుల స్పందన
గం॥10-00 నుండి గం॥1-00 వరకు - వక్తల ప్రసంగాలు
1) ప్రొఫెసర్ పి. వెంకటరావు డీన్, ఐ.ఆర్., గాయత్రి విద్యా పరిషత్ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్
2) శ్రీ నూకల ఫణి కృష్ణ Certified Analyst National Institute of Securities Markets
3) శ్రీ రవి ధర్మాల Co-Founder & CEO, Elios Technologies Inc.
4) డా॥ ఉపేంద్ర శ్రీనివాస్ Managing Director Quantum Speciality Diagnostics
మధ్యాహ్నం గం॥ 1-00 నుండి 2-00 వరకు - భోజన విరామం
గం॥ 2-30 నుండి 3-30 వరకు - విద్యార్థుల కార్యక్రమములు
గం॥ 3-30 నుండి 5-00 వరకు - ముగింపు ఉత్సవం
ముఖ్య అతిథి : ప్రొఫెసర్ శ్రీమతి శాంతమ్మ గారు Centurion University
విశిష్ట అతిధులు : వివిధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు

కార్యక్రమ అధ్యక్షులు : శ్రీ ఆదిభట్ల భాస్కరరావు
కార్యక్రమ నిర్వహణ : శ్రీ ఉపద్రష్ట శ్రీనివాస విశ్వనాధ శర్మ

sri vasavi process - 9247555372


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
Office : 99487 49799. Arilova : 73825 85777 Maddilapalem : 99084 24231, Yelamanchili : 9441356676